

18 వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు 10


### పారిశుధ్య నిర్వహణ

# సజావుగా జరగాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ ఆమ్రపాలి కాట ఎల్బీనగర్ జోన్ లోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్ నిర్వహణ, రోడ్ల పై పాట్ హోల్స్, రోడ్ల స్థితి గతులను పరిశీలించారు. సరూర్ నగర్ నుండి ఎల్బీనగర్, నాగోల్ రోడ్ మీదుగా ఉప్పల్ భగాయత్, ఉప్పల్ స్టేడియం రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి సంబంధిత అధికారులకు రోడ్డు మరమ్మతులు, శానిటేషన్ పై తీసుకో వాల్సిన చర్యలపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సరూర్ నగర్, ఉప్పల్, రామంతపూర్ చెరువులను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్స్, ఫాగింగ్ తదితరాలను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల పై ఏర్పడిన పాట్ హోల్స్ ను పూడ్చి వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎస్ మక్తా ప్రభుత్వ ఉన్నత పాఠశాల-

# కమ్యూనిటీ హాల్ తనిఖీ

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన జరగానిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖైరతాబాద్ మండలం సోమాజీగూడలోగల ఎం.ఎస్. మక్తా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను,కమ్యూనిటీహాల్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని విభాగాలను పూర్తిగా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతినుంచి 10వ తరగతివరకు ఒకే చోట తెలుగు,ఉర్దు,ఇంగ్లీషు మీడియం ఉండడంతో విద్యార్థుల సంఖ్యకూడా ఏక్కువగా ఉందన్నారు. పాఠశాల వెనుక బాగంలోగల కమ్యూనిటీహాల్‌ను పరిశీలించారు. ఈ ప్రాంత ప్రజలు,కార్యక్రమాలు చేపట్టడంతో విద్యా బోధనకు అంతరాయం కలుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాముఖ్యత ఇస్తుందనిఆదిశగా హైదరాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల దృష్ట్యా పాత పాఠశాల స్థలంలో అన్ని హంగులతో నూతన పాఠశాల నిర్మాణం చేపట్టే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రైమరీ,ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం,విద్యా బోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగితెలుసుకున్నారు. అన్ని విధాలుగా అనుకూలంగా ఉనన చోట కమ్యూనిటీహాల్‌ను ప్రభుత్వ స్థలంలో చేపట్టడం జరుగుతుందన్నారు. పాఠశాలతోపాటు కమ్యూనిటీహాల్,ఈద్గా స్థలంను కూడ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,ఈఈ. షఫీ మియా,,ప్రైమరీ,ఉన్నత పాఠశాలల హెచ్.ఎం.లు మహమూద్ అలీ,గయాసుద్దీనఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి

# పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దాలి

- ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : చెరువుల సుందరీకరణలో భాగం గా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృాఎద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపి వివేకానంద సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృాఎద్ధి పనులపై అలాగే రూ.46 కోట్లతో చేపట్టనున్న పనులపై ఎమ్మెల్యే వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్క రించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వైకుంఠ ధామాల అభివృాఎద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేజ్ -2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృాద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి

మిగతా 2లో



# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దాలి

**మొదటి పేజీ తరువాయి :** పనులు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుం డా, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడ ంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం చేపట్టాలన్నారు. యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడ తాయి. క్రీడాభి వృద్ధిలో భాగంగా గాజులరామా రం, ఎస్.ఆర్. నాయక్ నగర్, గోదావరి హోమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్, ఆర్.కె. లేఅవుట్, మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడ ంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల న్నారు. బాలానగర్ – నర్సాపూర్ ప్రధాన రహదా రిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలన్నారు. నియోజకవర్గం ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు బతుకమ్మ ఘాట్లను అందుబాటులో తీసుకురావాలి. నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని రోడ్ల అభివృద్ధితోనే నియోజ కవర్గ అభివృద్ధి సూచిస్తుందని, నియోజకవర్గ ంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట – షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరి ంగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపా దేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ ... చిరు వ్యాపారులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కోఠి ఉస్మానియా బస్ స్టాప్ లో 94వ స్టాప్ వద్ద దాదాపు మూడున్నర తులాల బంగారం, వెయ్యి రూపాయల క్యాష్ ఉన్న పర్సు చిరు వ్యాపారులకు మంగళవారం దొరికింది. సాయంత్రం 3 :00 గంటల ప్రాంతంలో దొరికిన ఈ పర్సులో రెండు చిన్న చైన్లు, చెవి కమ్మలు ఉన్నట్లుగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి తెలిపారు. ఈ పర్సును చిరు వ్యాపారులు సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో తమకు అప్పగించారనీ అన్నారు. సొత్తు తాలూకు సంబంధిత వ్యక్తులు స్టేషన్ ను సంప్రదిస్తే పూర్వపరాలు పరిశీలించి అప్పగిస్తామని చెప్పారు. లేనియెడల సిఆర్పిసి 102 కింద కేసు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్సును అప్పగించిన చిరు వ్యాపారులను ఇన్స్పెక్టర్ అభినందించారు.

# ఘనంగా జాతీయ కార్పెంటర్స్ డే వేడుకలు





కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ సహకారంతో టెసా కంపెని అధ్వర్యంలో మంగళవారం ఎఎస్ రావునగర్ డివిజన్ భవానినగర్ కాలనీ వెల్ఫేర్ సోసైటీ హాల్ లో జాతీయ కార్పెంటర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెసా కంపెని డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ టెసా సలాం అనే నినాదంతో కార్పెంటర్లను గౌరవించడానికి కంపెని చేపట్టిన కార్యక్రమమే ఈ జాతీయ కార్పెంటర్స్ డే వేడుకల అని అయన అన్నారు. దక్షిణ భారతదేశంలో యాక్షన్ టెసా ఉత్పత్తుల అధికార ప్రధాన పంపిణిదారుడైన ఎం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంతర్గత ఉత్పత్తుల వృద్దిలో కార్పెంటర్లు చేసిన సేవలను ఆయన కోనియాడారు. సమాజానికి కార్పెంటర్లు అందిస్తున్న విలువైన సేవలను గుర్తించి,వారిని ప్రశంసించిన యాక్షన్ టెసా టీమ్ ను రామకృష్ణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టెసా కంపెని ప్రతినిధులు,కాప్రా కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# వందల ఏళ్ల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం

## శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : మంజీర నది తీరాన ఏడుపాయలగా వెళ్తున్న నీటి ఒడ్డున వెలిసి, వందల ఏళ్ల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని ఆలయం అని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ నియోజకవర్గం నాగ్సాన్ పల్లి లోని శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, భీమ్ రెడ్డి, సత్తిరెడ్డి, మహిపాల్ వార్డు ప్రెసిడెంట్ , శ్రీధర్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల దేవస్థానంలో ప్రజా ఆహార ఆడిట్ తప్పనిసరి, తెలుగు రాష్ట్రాల భక్తుల నమ్మకం వమ్ము చేయొద్దు : డా. కోట నీలిమ



డిప్యూటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; తిరుమల దేవస్థానంలో ప్రసాదం మరియు పుణ్యాహారాలకు సంబంధించిన పదార్థాల నాణ్యతను పర్యవేక్షించడం, ప్రజా సూపర్విజన్తో పాటు ఆహార అడిట్ నిర్వహించడం అత్యవసరం అని తెలంగాణా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మరియు సనత్నగర్ ఇన్చార్జ్ డాక్టర్ కోట నీలిమ తెలిపారు. ఇటీవల తిరుపతి లడ్డు వివాదాన్ని దృష్టిలో ఉంచుకొని, డాక్టర్ నీలిమ పేర్కొన్నది ఏమనగా, తిరుమల దేవస్థానం అనేది ప్రజల సమిష్టి కృషితో అభివృద్ధి చెందినది. ఈ ఆలయం ప్రజలకే చెందింది. ప్రాచీన కాలం నుంచీ వేల సంవత్సరాల నాటి సంప్రదాయం ఇది, దీనిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ప్రధానమైనది. ఈ సంప్రదాయాన్ని మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది, అని ఆమె అన్నారు. ఆమె మరో అంశాన్ని ప్రస్తావిస్తూ, భద్రత పేరుతో ఆలయంలో జరుగుతున్న పుణ్య కార్యకలాపాలు ప్రజల చూపుకు దూరంగా ఉండకూడదు. పారదర్శకతతో ప్రసాదం మరియు ఇతర ఆలయ కార్యాలు నిబంధనలకు అనుగుణంగా, ఆలయ గౌరవాన్ని నిలబెట్టేలా నిర్వహించబడతాయి, అని అన్నారు. తిరుమల తిరుపతి ఆలయంపై రెండు పుస్తకాలు రచించిన డాక్టర్ నీలిమ మాట్లాడుతూ, ఆమె మొదటి పుస్తకం తిరుపతి, ఒక జీవన విధానం వివిధ భాషల్లోకి అనువాదం చేయబడిందని తెలిపారు. ఈ పుస్తకం స్కంద మహాపురాణంలోని వ్రాసిన దృష్టికోణాల ఆధారంగా ఆలయ ఉత్పత్తి చరిత్రను అన్వేషిస్తుంది. ఈ పుస్తకంలో ఆమె ఆలయానికి సంబంధించిన శాసనా లను విశ్లేషిస్తూ, వాటి చరిత్రను వివరిం చారు. డాక్టర్ నీలిమ రెండవ పుస్తకం సేక్రేడ్ ఫుడ్స్ ఆఫ్ గాడ్‌లో తిరుమలలో స్వామి వారికి నివేదించబడే నైవేద్యాలు, ప్రసాదాల పునాది సంప్రదాయాలను వివరించారు. తిరుపతి లడ్డు ప్రసాదం కలుషితమైన విషయం సంచలనం రేపింది. ఈ వివాదం వల్ల ఆహార నాణ్యతపై సమగ్ర విచారణ అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, డాక్టర్ కోట నీలిమ పెద్దల పర్యవేక్షణను పునరుద్ధరించడం ద్వారా మన సంప్రదాయాలను గౌరవిస్తాము, అలాగే ప్రసాదం భక్తి యొక్క నిజమైన ప్రతీకగా నిలిచిపోతుంది, అని అన్నారు.

# ఘనంగా కళాశాల వ్యవస్థాపక దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థాపక దినోత్సవాన్ని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఘనంగా నిర్వహించింది. కళాశాల ప్రిన్సిపల్ డా. కె. జ్యోత్స్నప్రభ అధ్యక్షతన కళాశాల కామర్స్ అధ్యాపకుడు, పూర్వ విద్యార్థుల సంఘం సమన్వయకర్త డా.శివపురం సుబ్రహ్మణ్యం సహకారంతో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు జలగం సందీప్, ప్రధాన కార్యదర్శి చెరుకూరి మధు, సహకార్యదర్శి బి.సురేశ్, సభ్యులు మాల్యాద్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తాము కళాశాలలో చదువుకున్న రోజుల్లోని సంగతులను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, రంగోలి పోటీలను పెట్టి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు కళాశాలలో చేస్తున్నటువంటి గొప్ప కార్యక్రమాలను ప్రశంసించారు.



# బస్తీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు బస్తీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గాజులరామారం 125 డివిజన్ లోని అంబెద్కర్ నగర్, చంద్రగిరి నగర్ బస్తీల్లో వాటర్ వర్క్స్ సిబ్బంది అండర్ డ్రైనేజి లైన్ వేయడంతో, అక్కడి మెయిన్ రోడ్ ను తవ్వి వదిలేశారు. దీనితో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో.. ఈ విషయాన్ని ఆయా బస్తీల వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు స్పందించి ప్రభుత్వం తరవున సిసి రోడ్ నిర్మాణానికి 74 లక్షలు మంజూరు చేశారు. ★అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 74 లక్షలు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ వాసులు కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి, కూన శ్రీశైలం గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. బస్తీల్లో మంజీరా నీరు సరిగా రావడం లేదని, ఫాగింగ్ సరిగా చేయడం లేదని, స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని కాలనీ ప్రజలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులకి ఫోన్ చేసి ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు సతీష్, నవీన్, సంతోష్ యాదవ్, సంతోష్ గుప్తా, అమర్ నాథ్, శివరాజ్, శివ, వెంకటేష్, నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, లాల్ మహ్మద్, సుఖఃదేవ్, పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం చేయడం హేయమైన చర్య



- దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలి
- సనాతన ధర్మాన్ని నాశనం చేసే కుట్రలను భగ్నం చేయాలి
- హిందూ సమాజ పరిరక్షణకు యువత కంకణ బద్ధులు కావాలి
- ఎన్జీఓస్ కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ధార్మిక సంఘాల ప్రతినిధుల డిమాండ్

వన స్థలిపురం,మేజర్న్యూస్ఃకోట్లాది మంది ప్రజలు ఎంతో భక్తి భావంతో కొలిచే కలియుగ దైవం శ్రీ వేకంటేశ్వర స్వామి వారి తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని, సనాతన ధర్మాన్ని నాశనం చేసే కుట్రలను భగ్నం చేయాలని వనస్థలిపురం ఎన్జీఓస్కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో సమావేశమైన ధార్మిక సంఘాల ప్రతినిధులు, ఆధ్యాత్మిక వేత్తలు డిమాండ్ చేశారు. హిందూ సమాజ పరిరక్షణకు యువత కంకణ బద్దులు కావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఎన్జీఓస్కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో వివిధ ధార్మిక సంఘాల ప్రతినిధులు సమావేశమై లడ్డూ ప్రసాదంలో అనేక అపవిత్ర పదార్థాలు కలపబడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా, సనాతన ధర్మాన్ని సమూలంగా దెబ్బ తీసే విధఃగా కుట్రలు జరుగుతున్నాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అట్టి కుట్రలను భగ్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీ వారి భక్తులకు ప్రసాద విషయంలో, కైంకర్యాల విషయంలో ప్రస్తుత పాలక మండలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, శాస్త్రీయంగా ఆగమ శాస్త్రాల విధుల ప్రకారం జరుగుతాయని, అభ్యంతర పదార్థాలేవి లేని విధంగా నివేదనలు ఉంటాయని ఉంటాయని భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ అపచారాలకు పాల్పడిన అన్ని శక్తులను తగిన రీతిన శిక్షించాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిదులు డిమాండ్ చేశారు. ఇటువంటి దుర్మార్గపు చర్యలను వ్యతిరేకించడానికి యావత్ హిందూ సమాజం కంకణ బద్దులు కావాలని ఈ సందర్భంగా ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్. మంగపతిరావు, పెళ్లూరి సత్యనారాయణమూర్తి, యం.బాలసుబ్రమణ్యం, సిహెచ్. దుర్గాప్రసాద్, ఇతర సంఘాల నుండి ఎస్. సీతారామశర్మ, ఎం. తాతయ్య, సిహెచ్. శ్రీనివాస్, వి.రాంబాబు, పి.రవి, ప్రముఖ న్యాయవాది వి. సూర్యప్రకాష్, హిందూ పరిరక్షకులు, శ్రీ గణేష్ దేవాలయం సేవా సమితి తరపున పి.వి.కె సోమయాజులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ సిరిపురపు అప్పారావు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, రవిశర్మ, సిహెచ్. రామక్రిష్ణ, కె.వి శేషాచలపతి, సిహెచ్. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్‌లో ఆప్ నేతలకు ఘన స్వాగతం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వక్ఫ్ చట్టం సవరణ పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశానికి హైదరాబాద్ విచ్చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ పార్లమెంట్ సభ్యుడు సంజయ్ సింగ్ కు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డా . అన్సారీ, శివాజీ, ఆఫ్జల్, సోలొమన్ రాజ్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ ఫండింగ్‌తో ఇన్నోవేషన్‌ను ప్రోత్సహిస్తున్న కెఎల్ హెచ్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : జ్యూస్ వివిధ రంగాలలోని వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే రీతిలో , తమ వినూత్న ఉత్పత్తులను మరింత అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తూ ఏడు గురు విద్యార్థుల నేతృత్వంలోని స్టార్టప్‌లు సీడ్ ఫండింగ్‌ను అందుకున్నాయని కెఎల్ హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ సంతోషంగా వెల్లడించింది. అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ (ఏసిఐసి) %-% కెఎల్ స్టార్టప్ ఫౌండేషన్ ఇంక్యుబేషన్ మద్దతునిచ్చే ఈ ప్రాజెక్ట్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారించి, సామాజిక అవసరాల కోసం ఆచరణాత్మక పరిష్కారాలుగా దూరదృష్టి ఆలోచనలను అనువదించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సీడ్ ఫండింగ్ విద్యార్థులను తమ ప్రాజెక్ట్‌లను ముందుకు తీసుకెళ్లడానికి శక్తినిస్తుంది, నేటి ప్రపంచంలోని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి సాంకేతికతను ఉపయోగించుకునేలా వారిని ప్రోత్సహిస్తుంది. ఏఐ తో వేటను ఎదుర్కోవడం నుండి వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడం వరకు, ఈ కార్యక్రమాలు బాచుపల్లి మరియు అజీజ్ నగర్‌లోని కెఎల్ హెచ్ క్యాంపస్‌లలో ప్రోత్సహించబడిన ఆవిష్కరణ స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా కెఎల్ హెచ్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి . పార్ధ సారధి వర్మ మాట్లాడుతూ, “ఈ కార్యక్రమాలు మా క్యాంపస్‌లలో సృజనాత్మకత మరియు వ్యవస్థాపకత యొక్క సంస్కృతిని ప్రోత్సహించడానికి రూపొందించబడ్డాయి. వినూత్నమైన పరిష్కారాలు ద్వారా సామాజిక



సమస్యలను పరిష్కరించేందుకు మేము విద్యార్థులను ప్రేరేపించాము. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులను వినూత్నంగా ఆలోచించటానికి ప్రోత్సహించటం తో పాటుగా సమాజానికి ప్రయోజనం కలిగించే రీతిలో పరిష్కారాలను అందిస్తాయి . మేము వారికి కీలకమైన నిధులు మరియు వనరులతో మద్దతునిస్తున్నాము. అందించిన సీడ్ ఫండింగ్ ఈ విద్యార్థులను ప్రోటోటైప్ చేయడంలో మరియు తమ ఆలోచనలను పరీక్షించడంలో తగిన అవకాశాలు కల్పిస్తుంది, మార్కెట్-సిద్ధంగా ఉన్న ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి వారిని చేరువ చేస్తుంది” అని అన్నారు.

# హెల్ప్ ఫౌండేషన్ సేవ..

ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : హెల్ప్ ఫౌం డేషన్ (సత్తెనపల్లి) ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎస్ఆర్ డి జి పాఠశాల (సర్దార్ పటేల్ నగర్) నందు విజయవాడ వరద బాధితుల సహా యార్థం విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల బృందం విరాళాలు



సేకరించడం జరి గింది. ముందుగా గౌరవ నీయులు గురజాడ వెంకట అప్పారావు జయంతి సందర్భంగా నివాళు లర్పించి మాట్లాడుతూ సమాజానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఆయన యొక్క అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు %ఎ% రాధా రాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిన్న వయసు నుంచి ఇతరులకు ఇవ్వడం పంచడం అనే మంచి లక్షణాలను అలవర్చుకుంటే భగవంతుడు మనకు ఎంతో ఇస్తాడని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవనీయులు పివిపి అంజనీకుమారి (సివిస్సి కోర్టు సూపర్డెంట్) మాట్లాడుతూ అల్ప పీడన ప్రభావము వలన అతలాకుతలమైన వరద బాధితులకు ఎస్ ఆర్ డి జి పాఠశాల వారు ఉడతా భక్తిగా విరాళాలు సేకరించి లిహెల్ప్ ఫౌండేషన్‌లి ద్వారా బాధితులకు సహాయం అందేలా చేయడం చాలా మంచి పరిణామమని , ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక స్వచ్ఛంద సంస్థలు ఎంతోమంది సామాజిక కార్యకర్తలు దాన్లో భాగస్వాములయ్యారని. ప్రతి ఒక్కరూ ఇది సామాజిక బాధ్యతగా భావించి ముందుకు వచ్చారని అన్నారు. పాఠశాల వారు సుమారుగా 25 వేల రూపాయలను సేకరించి హెల్ప్ ఫౌండేషన్ కి వరద బాధితుల సహాయార్థం సేవా కార్యక్రమాల నిమిత్తం అంజనీకుమారి సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు సభ్యులు సురేష్ ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను దోసుకున్న సన్విత ఆయుర్వదిక్, రియల్ ఎస్టేట్స్ పై చర్యలు తీసుకోవాలి : మాతంగి హనుమయ్య



హైదరాబాద్/మేజర్ న్యూస్: పైసా పైసా కూడబెట్టుకుని పెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తాయని ఆశ పడితే నిండా ముంచారని కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన దళిత, బహుజనులు కన్నీటి పర్యం తమయ్యారు సోమవారం లోయర్ ట్యాంక్ బంద్ లోని డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భాదితులు మాతంగి హనుమయ్య, ఆర్ టీ సి మాజీ ఉద్యోగులు ఎస్ ఆర్ మల్లయ్య, నర్సయ్య తదితరులు మాట్లాడుతూ కొనా నర్సి రెడ్డి ఎం డి గా ఉన్న సన్విత ఆయుర్వేదిక్, రియల్ ఎస్టేట్స్ సంస్థ తమను 2కోట్ల 50లక్షల కు పైగా,మా కు తెలిసిన జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోని ప్రజలను సుమారు 3వందల కోట్లకు పైగా మోసం చేశారని ఆరోపించారు. నగరం లోని వనస్తలి పురం పోలీసులకు2023లో పిర్యాదు చేయగా అప్పడి ఏసీపీ భీమ్ రెడ్డి తగిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని పెదవి విరిచారు. తన కూతురు నిచ్చితా ర్థం సందర్భంగా, అదే సంస్థ లో విధులు నిర్వహిస్తున్న తనకు పరిచయం ఉన్న సాయిని ఈశ్వర్, సంస్థ ఎం డి నర్సి రెడ్డి ని తీసుకు వొచ్చి ఆయుర్వేదిక్, రియల్ ఎస్టేట్ లల్లో పెట్టుబ డులు పెడితే 3నెలల్లో రెట్టింపు డబ్బులు ఇస్తామని నమ్మ బలికి తన వద్ద 11లక్షలు,తన మిత్రులైన ఎస్ ఆర్ మల్లయ్య, నర్సయ్య ల వద్దకూడ 10లక్షలు వసూలు చేసుకున్నారని. నమ్మిన తామందారమూ ఇతరుల ద్వారా సుమారు 2కోట్ల 50లక్షలు సంస్థ కు కట్టించమని తెలిపారు. మూడు నెలలు గాడిసినా వారినుండి ఎలాంటి సమాధానం లేకపోవదడం తో సంస్థ పరిధి లోని వనస్తలిపురం పోలీసులకు పిర్యాదు చేశామని ఇప్పడి వరకు కేసు పురోగతి ఏమిటో తెలియదని బావురుమన్నారు. ఈ విషయం లో ప్రభుత్వం,పోలీసు ఉంటాది కారులు జోక్యం చేసుకుని ఇంత పెద్ద దోపిడీకి పాల్పడ్డ నర్సిరెడ్డి, అతని అనుచరుడు సాయిని ఈశ్వర్ పైన చర్యలు తీసుకుని పిల్లకోసం అధిక లాభం వస్తుందని నమ్మి మోస పోయిన తమాలాంటి వండలాది భాధితులకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నామని వేడుకున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయలేకపోతే సచివాలయం వద్ద బైటయిస్తామని హెచ్చరుంచారు.

# విశ్వకర్మ భగవానుడు తొలి దైవం

ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : విశ్వ సృష్టి కర్త విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం ఉప్పల్ బగాయత్ విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవభవనం వెల్ఫేర్ ట్రస్ట్ ప్రాంగణం లో నిర్వహించడం జరిగింది. దానికి గాను దాదాపుగా 20,000 మంది భక్తులు యజ్ఞ మహోత్సవం లో పాల్గొనడం జరిగింది. ఈ యజ్ఞ మహోత్సవాన్ని గత 43 సంవత్సరాలనుండి హైదరాబాద్ లోని విశ్వబ్రాహ్మణ/ విశ్వకర్మ సంఘ పెద్దలు మొదలు పెట్టారు ఆ మహనీయులకు అభినందనలు చార్ కామన్ నుండి ఎక్సబిషన్ వరకు వివిధ వేశదారణలతో చూడచక్కని ఊరేగింపులతో శోబా యాత్ర జరిగేది. గత మూడు సంవత్సరాలనుండి మనకు గత %దీ=ా% ప్రభుత్వం ఇచ్చిన స్థలములో జరుపుకొనుచున్నాము మరియు యజ్ఞ మహోత్సవం చాలా ఖర్చుతో కూడినది కాబట్టి మనము ప్రభుత్వం తో ఆ విశ్వకర్మ భగవానుని యజ్ఞనికి తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రహ్మ/ విశ్వకర్మ సంఘము ద్వార 25 లక్షలు అడగడం జరిగింది. కాని ప్రభుత్వం 10 లక్షలు గత 3 మూడు సంవత్సరాలనుండి ఇవ్వడం జరుగుంది. ప్రతి సంవత్సరం యజ్ఞ కమిటీని ఏర్పాటు చేసుకోని వారి ఆధ్వర్యంలో మహా యజ్ఞం ఆనాయితీగా జరుగుంది కమిటీకి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మరియు ఉపాధ్యక్షులు సెక్రటరీలు ఇంక కొంత మంది సాజన్యముతో దాతల సహాయ సహకారాల తో శోబాయ మానంగా జరుగుతుంది. ఈ సంవత్సరం 2024 శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ ముఖ్యులు, బ్రహ్మశ్రీ బొడ్డుపల్లి రవి ప్రశాంత్ చారిఅధ్యక్షులు బ్రహ్మశ్రీ పబ్బోజు బిక్షపతి చారి ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ మహేశ్వరం సూర్యప్రకాష్ చారి గారు కోశాధికారి బ్రహ్మశ్రీ చొప్పదండి రామకృష్ణ చారి ఉపాధ్యక్షులు (ఈ సంవత్సరం అన్న ప్రసాద వితరణ దాత )మరియు వీరి ఆధ్వర్యంలో అందరి సహాయ సహకారాలతో దాదాపుగా 20 వేల మందికి అన్ని వసతులతో మహా యజ్ఞాన్ని నిర్వహించడం జరిగింది. ఇంత పెద్ద గొప్పగా అందరికి విశ్వకర్మ అనుగ్రహం కలిగేటట్టు దర్శించుకొనుటకు మంచి ఏర్పాట్లు, ప్రసాద వితరణ దాతలకు, పూజా యజ్ఞములో పాల్గొనినవారికి, ముక్యంగా అన్న ప్రసాద వితరణ దాతలకి విచ్చేసినటువంటి రాజకీయ ప్రముఖులకు వాలెంటర్స్ గా విచ్చేసిన ఆ విశ్వకర్మ పరమేశ్వరుని భక్తులందరికి సేవలనందించిన వారందరికీ ఆ విశ్వకర్మ భగవానుని అనుగ్రహం అందరికి కలగాలని అందరికి హృదయ పూర్వక అభినందనలు శుభాకాంక్షలుతెలిపారు. వేములవాడ మదన్ మోహన్ ఆచార్య రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘము చోళ్ళేటి కృష్ణమా చార్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్ రాగిఫణి రవీంద్రాచారి రాష్ట్ర కోశాధికారి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'SLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT : HAYATH-NAGAR
O.S. No. 741 of 2024
Between:
Madapalli Bharathamma and others ...Plaintiffs
AND
All concerned ...Defendants
To,
All Concerned
Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of Late Modepalll Neuron rip M. Wash who died on 13-03-2011 in respect of Suit Schedule Property and the same has been posted on 22-10-2024. If any person(s) having any objection or claims, they may appear on 22-104024 et 10:80 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.
SCHEDULE OF PROPERTY
All that the open land bearing plot No. 127, admeasuring 200 Sq.Yds its equivalent to 167.23 Sq.Mtrs in Survey No. 12/4, situated at Piglipur Village, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal), Ranga Reddy District, Under Pasumamula Grampanchayat and bounded by : North: Plot No. 126 South: Plot No. 128 East: Plot No. 141 West: 30' Ft wide Road
\\ By order of the court //
M/s. K. Surender Reddy Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

# నగరంలో కురుస్తున్న వర్షాలకు జిహెచ్ఎంసి అలర్ట్

## అధికారులను అప్రమత్తం చేసిన కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసి మరింత మెరుగైన సేవలు అందించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. నగరంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నగరంలో పలు చోట్ల భారీగా, మరికొన్నిచోట్ల తేలిక పాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట క్షేత్ర స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో జోనల్ అధికారులతో పాటు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులను పర్యవేక్షణ చేసి వాహన దారులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా వెంటనే చర్యలు తీసుకున్నారు. నగరంలో 154 మాన్సూన్ ఎమర్జెన్సీ బృఎందాలు, 252 స్టాటిక్ బృఎందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వాతావరణ శాఖ వర్ష సమాచారం అందించిన నేపథ్యంలో వెను వెంటనే ముందస్తు జాగ్రత్తల పై కమిషనర్ క్షేత్ర స్థాయి అధికారులను అప్రమత్తం చేసి వరద నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటి కప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్ ల వద్ద నిలిచిన నీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కూడా వర్షాలు కురిసే సందర్భంలో ఇంటికే పరిమితం కావాలని పిల్లలను, వృఎద్ధులను కూడా వర్షంలో ఎక్కడికి పంపించవద్దని, అత్యవసరమైన పని ఉంటేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతున్నది.రోడ్లపై నిలిచిన వరద నీటితో రిస్కు తీసుకోవద్దని, ఎవ్వరైనా మ్యాన్ హోల్స్ తెరిచి ఉంటే తిరిగి మాయకుండా అలాగే ఉన్న పక్షంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. వరద నీరు నిలిచిన, ప్రవహిస్తున్నా నీటిలో నడవడం వల్ల కలిగే ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని నగర ప్రజలను జిహెచ్ఎంసి కమిషనర్ కోరారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతున్నదని, దోమల నివారణకు అందరూ కృఎషి చేయాలని, సీజనల్ వ్యాధుల పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన డాక్టర్ నరేష్ కొరడాల



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నిర్వహిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శేరి లింగంపల్లి అసెంబ్లీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో సుమిత్ర నగర్ లో ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ గారు విచ్చేసి సభ్యత్వ కార్యక్రమని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృఎద్ధి ఆకాంక్షించే వాళ్ళందరూ నరేంద్ర మోడీకి మద్దతుగా బిజెపి లో చేరాలని కోరారు. బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, శంకరన్న, లలిత రెడ్డి, మమత హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లతో కలిసి షిల్లాంగ్‌లో డిప్యూటీ మేయర్ పర్యటన

## మాప్లీనాంగ్ తరహాలో హైదరాబాద్‌ను పరిశుభ్ర నగరంగా మారుస్తాం



మియాపూర్,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత ఆధ్వర్యంలోని కార్పొరేటర్లు షిల్లాంగ్లో, స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాప్లీనాంగ్లో పర్యటించారు. ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాప్లీనాంగ్లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధానాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి కార్పొరేటర్లు,ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్,మంజుల రఘునాథ్ రెడ్డి , మాధవరం రోజాదేవి రంగారావు లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ లో స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాప్లీనాంగ్ లో పర్యటించామని, ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాప్లీనాంగ్ లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధి విధానాల పై వారిని అడిగి తెలుసుకున్నామని అన్నారు. అదేవిధంగా మేఘాలయ, షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాతాలలో పారిశుధ్యం , వ్యర్థాల నిర్వహణలో అవలంభిస్తున్న విధి విధానాలను, పట్టణ అభివృఎద్ధి పద్ధతులు, పురపాలక సేవలపై అమలవుతున్నా ఉత్తమ పద్ధతులను సేకరించి, విజయవంతమైన పారిశుధ్య విధానాలను పరిశీలించి హైదరాబాద్ మహా నగరంలో అమలు పరిచేందుకు తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

# లైబ్రరీలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే వేడుకలు




ముషీరాబాద్,మేజర్న్యూస్ :55వ ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే వేడుకలు చిక్కడపల్లి శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయంలో పలు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు శ్రమదానం (స్వచ్ఛభారత్ కార్యక్రమం)నిర్వహించి సందడి చేసారు.ప్రగతి, సెయింట్ జోసెఫ్, ఏవీ కాలేజీ ,మల్లారెడ్డి కాలేజీ తదితర సుమారు 10కి పైగా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.లైబ్రరీలో పుస్తకాలను దుమ్ముదులిపి సర్దారు.లైబ్రరీలోని పలు గదులను శుభ్రం చేసి దుమ్ముదులిపారు. అధికారులు పల్లవి, అనుపమ ,అన్నపూర్ణ(ఎన్ఎస్ఎస్), నర్సింహాగౌడ్(ప్రాజెక్ట్ )లు పాల్గొన్నారు. పి.పద్మజ(సంస్థ కార్యదర్శి),గ్రంథాలయ ఉద్యోగులు-ఎం.సుబ్బలక్ష్మి, చంద్రకళ, చాగంటి అయోధ్య, మహేందర్, వరప్రసాద్, సుకేశ్ ,వెంకటేశ్ యాదవ్, వెంకట్రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రతిభారెడ్డి, శుక్లా, మదన్మోహన్, ఉమా,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో స్వచ్ఛ భారత్ చేపట్టండి

## గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు డబ్బింగ్ కళాకారుడు రాజు పిలుపు, ఘనంగా ఎన్ఎస్ఎస్ డే








హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం. (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు శాస్త్రీయ దృఎక్పథంతో చేపట్టి, నిబద్ధతతో చురుకుగా పాల్గొనాలని ఐదు నంది అవార్డుల గ్రహీత, ప్రముఖ డబ్బింగ్ కళాకారుడు ఆర్.సీ.ఎం. రాజు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని జాతీయ సేవా పథకం మంగళవారం నిర్వహించిన 'ఎన్ఎస్.ఎస్ దినోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ,తన కళాశాల రోజులు, ఎన్ఎస్ఎస్ ,ఎన్ సీసీ లో తన అనుభవనాలను గుర్తుచేసుకున్నారు. వాలంటీర్లను సమాజంలో ప్రత్యేకమైన వ్యక్తులుగా ఎన్ఎస్ఎస్ నిలబెడుతుందని చెబుతూ,సమాజ సేవ ప్రాముఖ్యతను వివరించారు. తాను డబ్బింగ్ చెప్పిన కల్కి తంగళన్ వంటి పలు సినిమాలలోని డైలాగ్ లను చెప్పి విద్యార్థులను ఉత్సాహపరిచారు. పునర్వినియోగించ దగ్గ వస్తువులను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. శుభ్రత నాగరికతకు చిహ్నమంటూ,దానిని మనమంతా పాటిద్దామనే ప్రతినబూనాలని రాజు ఉద్బోధించారు. గీతం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ అధికారికంగా వేడుకలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించగా, అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ,ఇతర విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మసలుకోవాలని,సచ్ఛీలత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణం, నిస్వార్థతలు తమ పని విధానంలో ప్రతిబింబించాలని సూచించారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, ఎటువంటి. పరిస్థితులు, ఏ సమయం అనేది చూడకుండా, సమాజ సేవలో ఎల్లవేళలా గీతం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు. ముందుంటారంటూ, సాధారణ ఎన్నికలలో వెబ్ క్యాస్టింగ్ వంటి కొన్ని సేవా కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు. ఎన్ఎస్ ఎస్ గీతాలాపనతో అరంభమైన కార్యక్రమం, కార్యక్రమ సమన్వయకర్త భార్గని వందన సమర్పణతో పాటు పలు సాంస్కృఎతిక ప్రదర్శనలతో ముగిసింది. వాలంటీర్లలో సేవా స్ఫూర్తిని, వారి వ్యక్తిగత ఎదుగుదలను పెంపొందిస్తూ,ఈ వేడుక విజయవంతమైంది.

# మియాపూర్‌లో రోడ్డు ప్రమాదం

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ లో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృఎతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ నుండి కూకట్ పల్లికి వెళ్ళే ప్రధాన రహదారి పిల్లర్ నంబర్ 622 వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో వ్యక్తి తీవ్ర రక్తస్రవంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృఎతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృఎతుడి వివరాలను సేకరిస్తున్నారు. సిసిటివి కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మియాపూర్ పోలీసులు హిట్ అండ్ రన్ గా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృఎతదేహాన్ని శవ పరక్ష నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# ఏఎంఎస్‌ను కొనసాగించండి - జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి కాంట్రాక్టర్ల వినతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాన్యువల్ మెయింటెనెన్స్ సిస్టం (ఏఎంఎస్) కొనసాగించాలని ఏఎంస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇనామ్ ఉల్ హక్ కోరారు. ఈ మేరకు ఎండీ అశోక రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాము ఏంఎస్ కింద జలమండలి పరిధిలోని అన్ని డివిజన్లలో ఎమర్జెన్సీ పనులు మొదలు ఎంసీసీ ఫిర్యాదుల్లో వచ్చే పొల్యూషన్, లీకేజీలు, చోకేజీలు, డ్యామేజ్ అయిన సీవరేజి మ్యాన్ హోళ్లు, పైపు లైన్ల మరమ్మతులు, సివిల్ వర్కులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ వరకు అన్ని పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఎస్ఎస్ఆర్ పద్ధతి అమల్లో ఉన్నప్పుడు చాలా తక్కువ మొత్తంలో పని కేటాయించే వారని.. దీని వల్ల అంతే స్థాయిలో పనులు జరిగేవన్నారు. కానీ తర్వాత వచ్చిన ఏఎంస్ వల్ల తక్కువ కాలంలో అన్ని రకాల పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత వ్యవస్థలో 12 శాతం జీఎస్టీ ఉంటే.. ఇప్పుడు 18 శాతం జీఎస్టీ కడుతున్నామన్నారు. అంతే కాకుండా మెటీరియల్ ఖర్చు కూడా పెరిగిందన్నారు. అయినా.. వాటన్నింటికి వెనుకాడకుండా.. జలమండలి అధికారుల ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ఇందుకు థర్డ్ పార్టీ నుంచి క్వాలిటీ ధ్రువపత్రాల్ని సైతం అందుకుంటున్నామని చెప్పారు.అంతే కాకుండా.. ఈ ఏఎంస్ వల్ల తాము చేసిన పనులకు నిర్ణీత గడువులోగా బిల్లులు కూడా అందుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఎండీ అశోక్ రెడ్డికి, బోర్డు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కానీ కొన్ని కాంట్రాక్టర్ల అసోసియేషన్లు ఏంఎస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని.. బోర్డు పాలసీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. కానీ తమ మద్దతు మాత్రం ఏఎంఎస్ కే ఉందని స్పష్టం చేశారు. ఈ ఏఎంఎస్ వ్యవస్థను భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగించాలని, అందుకు తమ అసోసియేషన్ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# బీసీలకిచ్చిన హామీలను నెరవేరుస్తాం

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ బీసీల కిచ్చిన హామీలు నెరవేర్చే విధంగాపార్టీ అధిష్టానం చర్యలు తీసుకొంటుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్దీపాదాస్ మున్షీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీ లకు ఇచ్చిన హామీలు అమలుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షీ కి బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రతినిధులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సోషల్ జస్టిస్ పార్టీ నేతలు మంగళవారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. నల్గొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమన్వయంతో ఈ వినతి పత్రం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో కులగణన అంశంపై మాట్లాడుతున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఆ ప్రక్రియ చేపట్టాలని దీపాదాస్ ను కోరారు. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా తనను కలిసిన ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోందని కూడా చెప్పారు.ఆమెను కలిసిన వారిలో ఫోరమ్ ప్రతినిధులు ప్రొ. ఇనుకొండ తిరుమలి, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కే వి గౌడ్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుకిరణ్ కుమార్ గౌడ.బిక్కి ప్రధాన కార్యదర్శి దాసరి కిరణ్, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు నరెందర్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు. బీసీ జెఏసి అధ్యక్షుడు అవ్వారు వేణు, బత్తిని కీర్తిలత గౌడ్, గౌలికర్ నర్సింగ్, మురళీ తదితరులు ఉన్నారు.

# న్యూ ఏజ్ కెరీర్స్ ఫర్ న్యూ ఇండియా పెర్స్పెక్టివ్ టూర్ 2024

## సదస్సును విజయవంతంగా ముగించిన అరెనా యానిమేషన్





హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలోని ప్రముఖ యానిమేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒకటైన అరేనా యానిమేషన్, హైదరాబాద్‌లో యువత కోసం "న్యూ ఏజ్ కెరీర్స్ ఫర్ న్యూ ఇండియా : పెర్స్పెక్టివ్ టూర్ 2024ను విజయవంతంగా నిర్వహించింది. సోమవారం హైదరాబాద్‌లోని కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆడిటోరియంలో ఈ సెమినార్ జరిగింది. ఈ సృజనాత్మక రంగంలో నేర్చుకునేందుకు, ఎదగడానికి ఆసక్తిగా ఉన్న 400 మందికి పైగా యువతీ యువకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నిపుణులతో తమ ఆలోచనలను పంచుకున్నారు 'పర్స్పెక్టివ్స్'అనేది పరిశ్రమ గురించి లోపలి విషయాల గురించి తెలుసు కోవాలనుకునే వారికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది.ఇది ఔత్సాహిక విద్యార్థులకు కీలకమైన సందర్భాన్ని సూచిస్తుంది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం జరుగుతుంది.ఈ రంగంలో పాల్గొనేవారిని ఆకర్షించడానికి ఈ కార్యక్రమం ప్రసిద్ధి చెందింది.యాని మేషన్, వీఎఫ్ఎక్స్,మల్టీమీడియా,గేమింగ్, వెబ్ డిజైన్‌లో కెరీర్‌లను అన్వేషించడానికి ఆసక్తి ఉన్న అనేక మంది విద్యార్థుల కోసం ఈ కార్యక్రమం నిర్వహించబడింది. హాజరైన వారికి పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులచే ఆలోచనలను రేకెత్తించే సెషన్‌లు అందించబడ్డాయి. అలాగే అగ్రశ్రేణి యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, ఫిల్మ్ మేకింగ్ వెనుక ఉన్న క్లిష్టమైన ప్రక్రియల గురించి ఎన్నో విషయాలను విద్యార్థులు తెలుసుకోగలిగారు. హార్న్‌బిల్ స్టూడియోస్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కొత్తపల్లి, గ్రీన్‌గోల్డ్ యానిమేషన్ నుండి కె.రామకృష్ణ ( వీ ఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్), జి. లక్ష్మణ్, జె. మెహర్ ప్రసాద్ తో సహా ప్రముఖ పరిశ్రమ నిపుణులు తమ అమూల్యమైన దృక్పథాలు, సాంకేతిక పరిజ్ఞానంపై లోతైన విషయాలతో ఈ కార్యక్రమానికి హాజరైన వారిని ప్రేరేపించారు. హార్న్‌బిల్ స్టూడియోస్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కొత్తపల్లి "మేకింగ్ ఆస్పిరెంట్స్ ఇండస్ట్రీ-రెడీ ఇన్ ది వరల్డ్ ఆఫ్ విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్, గేమింగ్" అనే అంశంపై అద్భుతమైన సెషన్‌ను అందించారు.

# సమాజ సేవకురాలు అలీస్‌కు ఘన నివాళులు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : సహృదయిని, సమాజసేవకురాలు, ప్రముఖ నర్సు మాధవరం అలీస్(86)అకాల మృతికి(సెప్టెంబర్5) మన్నా చర్చిలో ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవరం సుబ్బలక్ష్మి, ఇందుపల్లి చంద్రశేఖర్, విజయ్‌ప్రణీత్, అనూష, ఇందిర, ప్రవీణలు పాల్గొన్నారు. నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు అలీస్ కు ఘననివాళులు అర్పించారు.

# పద్మశాలీలకు పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

- ఉపాధి అవకాశాలు కల్పించి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందించాలి
- రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వీరపత్రి అనిల్‌కు గద్దె విజయ్‌నేత వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేటర్ చైర్మన్ వీరపత్రి అనిల్ ను బిఎన్‌రెడ్డినగర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పద్మశాలి కులంలో ఉన్న లక్షలాది మంది పేద ప్రజలు చిరు వ్యాపారం కొనసాగిస్తు ఒడిదుడుకులతో జీవనం సాగిస్తున్నారని, అందుకోసం పద్మశాలీ కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిరుపేదలైన పద్మశాలీలకు ప్రభుత్వం నుంచి ఆసనివ్వాలని, మెరుగైన ఉపాది అవకాశాలు కల్పించి బ్యాంకుల ద్వారా రుణ సహాయం అందించే విధంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత అనిల్‌ను కోరారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడ్డ పద్మశాలీల అభ్యున్నతికి పాలకవర్గాలు ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హై టెక్ సిటీ పద్మశాలి సంఘం వ్యవస్తాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ నేత, డాక్టర్ మార్త రమేష్, కుల పెద్దలు గుంటి నగేష్, భోగ జగదీష్ నేత, దుస్స సుధాకర్ నేత, జిల్లె రఘునేత ఉన్నారు.

# నగర పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమోఘం

## అంబర్‌పేట్ సర్కిల్ ఎంఓహెచ్ డాక్టర్ హేమలత



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : సఫాయి కార్మికుల ఐక్యతతోనే పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర ముఖ్యమని అంబర్పేట్ సర్కిల్ ఏ ఏం హెచ్ ఓ డాక్టర్ హేమలత అన్నారు. ఈ మేరకు మంగళవారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మేలుకోటి పార్కు సమీపంలో పారిశుద్ధ్య కార్మికులతో స్వచ్ఛతాహి - సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ సూపర్వైజర్ ఎస్ తిరుపతి నాయక్, కార్మికులతో కలిసి ఆమె బ్యానర్ తో ప్రదర్శన నిర్వహించి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెత్త ఏరివేతలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుట్ పాతులు, వ్యాపార సముదాయాల వద్ద పారిశుద్ధ్యన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రత కార్మికుల ఐక్యత తో నే సాధ్యమవుతుందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా కార్మికులు పారిశుధ్యం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ ఎస్ తిరుపతి నాయక్ ఎస్ ఎఫ్ ఏ సోమయ్య సతీష్ చంద్ర అర్జున్ శ్రీనివాస్ కామేశ్వర్ మధు శ్రీనివాస్ శ్రీధర్, స్వచ్ఛత ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



టిపిసిసి నూతన అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ని గాంధీభవన్ లో కలిసి చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఆర్గనైజషన్ సెక్రటరీ ఏఐసీసీ డేటా ఐటీ స్టేట్ కో ఆర్డినేటర్ ఎన్ను శ్రీకాంత్ రెడ్డి, కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



కాప్రా,మేజర్ న్యూస్ : సర్ధార్ వల్లబాయ్ పటేల్ నేషనల్ అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన అమిత్ గార్గ్ ను అకాడమీలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అమిత్ గార్గ్ ను కలిసిన వారిలో దిల్ సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయం చైర్మన్ మల్లయ్య ఉన్నారు.

# నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు

## జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాటా అధికారులకు ఆదేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నియంత్రించడంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ల సమన్వయంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారు. ప్రతి పి.హెచ్.సి, బస్తీ దవాఖానా, ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగ్యూ కు సంబంధించిన పరీక్షలు చేసి 24 గంటల్లో పాజిటీవ్/నెగిటీవ్ వివరాలను ప్రజలకు అందిస్తున్నారు. సంబంధితుల ఫోన్లకు వాట్సప్ మెసేజ్ పంపిస్తున్నారు. గుర్తించిన కేసులకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చికిత్స లు అందిస్తున్నారు. నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు యాంటీ లార్వా ఆపరేషన్ లు, ఫాగింగ్, పైరిత్రమ్ రసాయనాలను స్ప్రే చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతు ంది. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి కాలనీలలో ఇంటింటికి వెళ్లి విస్తృఎత ప్రచారం చేయడంతో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు. గత మూడు సంవత్సరాల నుండి కేసులను గుర్తించిన ఏరియాలను హాట్ స్పాట్ గా గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు దోమల వ్యాప్తిని నివారించడంలో భాగంగా ఇళ్లలో నీరు నిల్వ ఉండే డ్రమ్ లు, కుండలు, ఓవర్ హెడ్ ట్యాంక్ లలో ఉండే నీటిని కనీసం వారానికి ఒక సారి తొలగించి శుభ్రంగా కడిగి ఆరబెట్టిన తర్వాత నీటిని నింపుకొని వాడుకున్నట్లైతే డెంగ్యూ, మలేరియా మొదలగు జబ్బులు రాకుండా నివారించవచ్చని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా పూల కుండీలు, కూలర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మంచి పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. ప్రజలు పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్స్ తదితర వ్యాధులకు గురైతే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకుని తగిన చికిత్సలు పొందాలని జిహెచ్ఎంసి వైద్యాధికారులు నగర ప్రజలను కోరారు.

## శ్రీ తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడుతున్న

# అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలి

**● అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ● శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఒక్కరోజు దీక్ష ● కలియుగ వెంకటేశ్వర స్వామి వారి భక్తులందరు పాల్గొనాలి**

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; తిరుమల లడ్డు పవిత్రత ను కాపాడాలని, భక్తులకు కలిగిన అనుమానాలను నివృఎత్తి చేయాలనీ, దొషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రేపు బుధవారం నామాలగుండు లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లాస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీ నోముల ప్రకాష్ రావు సహకారం తో ఒకరోజు దీక్ష చేయనున్నట్లు అధ్యక్షులు శ్రీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ నేడు విడుదల చేసిన పత్రిక ప్రకటన లో తెలిపారు. ..... ప్రతి ఏడు వచ్చే వైకుంఠ ఏకాదశి రోజున ఆ స్వామి వారిని దర్శించుకో కుండా ఉండలేమాని అయన వివరించారు.. ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి పొందిన తిరుమల స్వామి వారి లడ్డు తయారీలో అపవిత్రం జరిగిందని ఆరోప ణలు రావడం ఎంతో దురదృఎష్టం.... భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా జరుగుతున్న ప్రచారం పై తిరుమల అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉంది... జరుగుతున్న ప్రచారం పై తిరుమల అధికారులు శాస్త్రోత ంగా శాంతి హోమాలు చేసుకుంటూ, సంప్రోక్షణ కార్యక్రమం చేయడం తో చేతులు దులువుకుంటున్నారు, కానీ ఈ చర్యలకు సహకరించిన అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.... ఈ చర్యను కండిస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన




ప్రయాచిత్తా దీక్ష కు తాము పూర్తి మద్దతు ఇస్తునట్లు అయన పేర్కొన్నారు.

# 10వ తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై అవగాహన సదస్సు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కెరియర్ ఒరియెంటేషన్ సెమినార్ నిర్వహించారు . నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు ఎలా స్థిరపడం అని సతమతవవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10 వ తరగతి విద్యార్థులకు దిల్ సుఖ్ నగర్ నారాయణ విద్యాసంస్థ. యాజమాన్యం కెరియర్ ఒరియెంటేషన్ సెమినార్ ని ఎ.జి. ఎం. హేమాంబర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సుకు పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ , ఎ.ఒ. కిరణ్ మేడమ్ , మరియు ముఖ్య అతిథులుగా రాధాకృఎష్ణ కళాశాల డీన్ , పాఠశాల జి.యమ్, కె.గోపాల్ రెడ్డి , మరియు గౌరవ అతిథులుగా విజయ్ టికి , ఆర్ అండ్ హెడ్, (కో స్కూల్స్), పద్మ రాణి (నారాయణ బైపిసి డీన్ ) హజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, వారి తల్లి దండ్రుల సందేహాలను పాఠశాల ప్రిన్సిపల్ అనిమార్ మరియు అధ్యాపక బృఎందం స్పష్టమైన, సమాధానాలను అందించారు

# ఐజి కాలనీ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టిన కార్పోరేటర్



కాప్రా,మేజర్ న్యూస్..సోమవారం రాత్ర కురిసిన వర్షానికి చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీ వంతెన వద్ద కల్వర్టులో నీటి ప్రవహాం ఎక్కువై వర్షపు నీరు రోడ్డు పైన ప్రవహించింది. దీంతో స్థానికులు కార్పోరేటర్ బొంతు శ్రీదేవికి సమాచారం అందించటంతో వెంటనే స్పందించిన అమె జిహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు,యుజిడి బృఎందంతో పనులు చేపట్టారు. కల్వర్టు లో జెసిబి సహాయంలో చెత్తా చెదారంను తోలగించి,చుట్టుప్రక్కల ఉన్న చెట్లు మట్టి వ్యర్థాలను తోలగించి నాలాలో నీరు సాఫీగా ప్రవహించేలా పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజికాలనీ అధ్యక్షులు ముత్యాలు,కాలనీ ప్రతినిధులు నజీర్,వెంకట్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,రాజుగౌడ్,గోపాల్,హీరాలాల్ నాయక్,గణేష్ గౌడ్,సదానంద్,భానుచందర్,శ్రీను ,మురళీ గౌడ్ పాల్గొన్నారు.

## ఫార్మా సైంటిస్టు చామర్తి వేదానంద శర్మ ఇకలేరు



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ముషీరాబాద్లోని జవహర్నగర్కు చెందిన ఫార్మా సైంటిస్టు చామర్తి వేదానంద శర్మ (73)ఇక లేరు. 22న ఆదివారం రాత్రి గం.11.30 హఠాత్తుగా తీవ్రగుండెనొప్పి రావడంతో స్థానిక ఆసుపత్రికి కుటుంబసభ్యులు తరలించారు. మార్గమధ్య లోనే ఆయన తుదిశ్వాస విడచారు. వేదానంద శర్మ బాలానగర్ ఐడీపీఎ ల్లో సైంటిస్టుగా సుమారు 20యే ళ్ళపాటు సేవలు అందించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, బీజేపీ నేతలు చందు,రాజ్మోహన్, స్థానిక కాంగ్రెస్ నేత సంజీవ్రెడ్డి, కవి దీవి సుబ్బారావు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్ తదితరులు వేదానంద శర్మ అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన హఠాన్మరణం పొందడం బాధాకరమని సంతాపం వ్యక్తం చేసారు. వేదానంద శర్మ సోదరులు చామర్తి వాణీశ్వరశాస్త్రి, వాచస్పతిలు మాట్లాడుతూ ఫార్మా సైంటిస్టుగా వేదానంద శర్మకు మంచి కీర్తి ఉందని అన్నారు. జహీరాబాద్, షోలాపూర్ తదితర ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు వేదానంద శర్మ విలువైన సూచనలు అందించాడని తెలిపారు. వేమనారెడ్డి వికారాబాద్లో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వేదానంద శర్మ విలువైన సలహాలు అందించారని తెలిపారు. ఆంగ్ల భాషై వేదానంద శర్మకు మంచి పట్టు ఉందని చామర్తి సోదరులు తెలిపారు.. సైంటిస్టు, మంచి వ్యక్తిత్వం, మితభాషి, సహృదయుడు వేదానంద శర్మ అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ నివాళులు అర్పించారు.

## రాష్ట్ర జాతీయ-అంతర్జాతీయ ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రొత్సాహం-క్రీడా అధికారి సుధాకర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సూచనలమేరకు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ప్రొత్సహించడానికి దరఖాస్తులను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా యువజన,క్రీడా అభివద్ధి అధికారి సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభకు సంబంధించిన వివరములను ,సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు,రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జతచేసి వారి కార్యదర్శులు,శిక్షకులు,వ్యాయామ ఉపాధ్యాయులద్వారా ధృవీకరించి నేడు సెప్టెంబరు,25వ తేది సాయంత్రం5.00 గంటలలోపు జింఖానా గ్రౌండ్స్లోని జిల్లా యువజన,క్రీడా కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరములకు ఎస్.రవి మొబైల్ నెం.9293312848,రేయ్ శ్రీనివాస్ మూర్తి మొబైల్ నెం.9985348889ను సంప్రదించాలని ఆయన కోరారు.

## అర్హులైన నిరుద్యోగ యువత శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా అధికారి ఇలియాజ్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన కార్యక్రమంద్వారా అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన విద్యావంతులైన నిరుద్యోగ మైనార్టీ యువతకు శిక్షణ, ఉపాధి,ప్లేస్మెంట్ ప్రోగ్రామ్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లింలు,బౌద్ధులు,పార్సీలు,సిక్కుల,జైనులకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్తో గుర్తింపు పొందిన అనుబంధించబడిన ప్రముఖ శిక్షణా సంస్థలద్వారా వివిధ వృత్తి పరమైన అలాగే ఐ.టి. నైపుణ్యాలలో ఉచిత స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించబడుతుందని ఆయన పేర్కొన్నారు. స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆఫ్ ఏంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ మొదలైన వాటితో అనుబంధాల గుర్తింపు ఉన్న ఏదైనా ఇతర ప్రభుత్వ సంస్థ,పిల్లలు,బంధువులకు జీవనోపాధికోసం సంపాదించే కొద్ది మందికి ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో సరైన ఉద్యోగాలు పొందడానికి,స్వయం ఉపాధి వ్యవస్థాపకత కేంద్రాలు,క్రియాశీల యూనిట్లను ఏర్పాటు చేయడానికి వారికి నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం,ఈ కింది డిమాండ్ ఆధారిత వృత్తిపరమైన నైపుణ్యాలు,కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణను అందించడానికి రాష్ట్రంలోని శిక్షణ సంస్థల నుంచి టిజిఎంఎఫ్సీ ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది,కోర్సుల వ్యవధి 3నుంచి 6 నెలలవరకు ఉంటుందని ఆయన తెలిపారు. శిక్షణ సంస్థలు ప్రతిపాదనలను నాంపల్లి పబ్లిక్ గార్డెన్లోగల హజ్ హౌజ్ రజాక్ మంజిల్ వి.సి. అండ్ మేనేజింగ్ డైరెక్టర్,5వ అంతస్థు,టిజిఎంఎఫ్సీ ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలను దరఖాస్తు ఫార్మాట్ హైదరాబాద్లోని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించవచ్చని,మరింత సమాచారంకోసం మొబైల్. 040-23244501 అనే నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.



## సహాయం

వత్స కన్వీనర్,వెస్సో ట్రస్టు అధ్యక్షులు బంగారు తాతారావు బృందం చే విజయవాడ, ఖమ్మంలో వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# హైదరాబాద్‌లో గోల్ఫ్ టోర్నమెంట్




- ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు
- తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024
- 126 మంది గోల్ఫర్లు రాక
- ప్రైజ్ మనీ కోటి రూపాయలు

జబ్బిహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్ (హెచ్జీఏ), ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు 'తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024' ను హైదరాబాదు గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) సీఈవో ఉత్తమ్ సింగ్ ముండి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి రూపాయలు ప్రైజ్ మనీ గల ఈ ఈవెంట్ ప్రో–యామ్ ఈవెంట్ ఈనెల 25న జరగనుందని చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో 126 మంది గోల్ఫర్లు (123 ప్రొఫెషనల్స్, 3 ఔత్సాహికులు) పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్ ఐజీపీఎల్ (ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్) ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా, తెలంగాణ టూరిజం అసోసియేట్ పార్ట్‌నర్‌గా, డీఎస్ఆర్ బిల్డర్స్ పవర్డ్ బై పార్ట్‌నర్‌గా, హెూస్ట్ వేదిక హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్‌గా, బాలెంటైన్స్ అధికారిక భాగస్వామిగా ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్‌కు 2015 నుంచి తెలంగాణ ప్రభుత్వ మద్దతు ఉందన్నారు. ఈ ఈవెంట్‌లో టాటా స్టీల్ పీజీటీఐ ర్యాంకింగ్ లీడర్ వీర్ అహ్లావత్, మను గందాస్, ఉదయన్ మానే, శౌర్య బిను, కరణ్ ప్రతాప్ సింగ్ తదితర భారతీయ ఆటగాళ్ళు పోటీలో ఉన్నారు. అంతర్జాతీయ ఆటగాళ్ళు చెక్ రిపబ్లిక్‌కు చెందిన స్టెపాన్ డానెక్, బంగ్లాదేశీయులు జమాల్ హెుస్సేన్, బాదల్ హెుస్సేన్, ఎండీ అక్బర్ హెుస్సేన్, శ్రీలంకకు చెందిన ఎన్ తంగరాజా, కే ప్రబాగరన్, అండోరాకు చెందిన కెవిన్ ఎస్టీవ్ రిగైల్, నేపాల్‌కు చెందిన సుబాష్ తమంగ్, కెనడాకు చెందిన సుఖరాజ్ సింగ్ గిల్, దక్షిణ కొరియాకు చెందిన కెఇమ్ ఇన్, , జపాన్‌కు చెందిన మకోటో ఇవాసాకి, అమెరికన్ డొమినిక్ పిక్సిరిల్లో తదితరులు ఉన్నారన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెషనల్స్ మొహమ్మద్ అజర్, హార్దిక్ ఎస్ చావ్దాతో పాటు ఔత్సాహికులు సంకీర్త్ నిడదవోలు, విలోక్ గద్వాల్, అదిత్ అహ్లువాలియా ఉన్నారని చెప్పారు. తెలంగాణలో గోల్ఫ్ టూరిజం సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఈ టోర్నమెంట్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్ ప్రోత్సాహంతో 212 ఎకరాల విస్తీర్ణం, 18 హెూల్స్, 6017 గజాల, పార్–70 లేఅవుట్‌ను అందిస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఒక వారంలో అద్భుతమైన హెచ్జీఏ గోల్ఫ్ కోర్స్‌ను ప్రపంచ స్థాయి గోల్ఫ్ గమ్యస్థానంగా ప్రచారం చేయడంలో ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్

మానవ్ జైని మాట్లాడుతూ గత దశాబ్దంలో దక్షిణ భారతదేశంలో పీజీటీఐ మార్క్యూ ఈవెంట్‌లలో ఒకటైన తెలంగాణ గోల్కొండ మాస్టర్స్‌కు భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందన్నారు. గేమ్‌ను అభివృద్ధి చేయడంలో మా నిబద్ధతను ప్రదర్శించడానికి ఈ అసోసియేషన్ మాకు గొప్ప అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీకే రాజు మాట్లాడుతూ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ 10వ ఎడిషన్ ను హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 2015లో ప్రారంభించబడిన, ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్ పీజీటీఐ సర్క్యూట్‌లో ఒక ముఖ్యమైన భాగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశ, విదేశాల నుంచి అత్యుత్తమ ప్రొఫెషనల్ గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షిస్తుందన్నారు.

# నిత్య అన్నదానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ తిరుపతి గా రూపు దిద్దుకున్న యాదాద్రి పుణ్య క్షేత్రం లో విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం యాదాద్రి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం నిర్మించడానికి 1551గజాల స్థలములో ఐదు అంతస్తులో దాదాపు 100 గదుల భవనం నిర్మాణానికి అతి త్వరలో శంకు స్థాపన కార్యక్రమం జరుగబోతున్నందులకు మీ అందరికి తెలియజేసారు వేములవాడ మదన్ మోహన్.మీరు శాశ్వత రూము దాతలుగా వంశ పారంపర్యంగ ఉండడానికి ట్రస్ట్ ద్వార తీర్మానించందమైనది.రూము దాతలకు సంవత్సరానికి 30 రోజులు ఉచితంగా రూము ఇవ్వబడును. శాశ్వత సభ్యులుగా ఉండడానికి 1,50000/– ఒక లక్ష యాభై వేల రూపాయలు చెల్లిస్తే వారికి సంవత్సరానికి 8 రోజులు ఉచితంగా రూము ఇవ్వబడును.మనము నిర్మించబోయే అన్న దాన సత్రం లో సింగిల్ రూమ్స్, సూట్ రూమ్స్, డబుల్ బెడ్ రూమ్స్ మరియు బోంకెట్ హాల్ వగైరా అన్న దాన సత్రం డైనింగ్ అన్నివసతులతో ఉచిత భోజన వసతులతో మన విశ్వబ్రాహ్మణులకు యాదాద్రి పుణ్యక్షేత్రం లో ఈ సత్రం అందరి సహాయ సహకారాలతో నిర్మించుకునేందుకు ట్రస్ట్ తీర్మానించందమైనది. దాతలు ముందుకు రావాలని వేములవాడ కోరారు వేములవాడ మదన్ మోహన్ ఆచార్య ట్రస్ట్ చైర్మన్ విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం యాదాద్రి ట్రస్ట్ యాదగిరి గుట్ట యాదాద్రి భువనగిరి జిల్లా ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు 7569093025 వివరాలకు సంప్రదించాలని తెలిపారు.

# ఎపిలో ప్రొఫెసర్‌పై దాడి చేసిన శాసనసభ్యులపై చర్యలు తీసుకోవాలి : దళిత బహుజన పార్టీ



హైదరాబాద్/మేజర్ న్యూస్ :డా. బిఆర్‌అంబేద్కర్ ను అవమానించిన టీడీపీ మ్మెల్యే. దాడిచేసిన జెనసేన మ్మెల్యే పంతం నానాజీలు చేసిన దాడి ఘటనల పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత బహుజన పార్టీ. జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నగరం లో నిర్వహించిన మీడియా సమావేశం లో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ.చట్ట సభ ల రూపశిల్పి .బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ పట్ల ఉదేశ్యం పూర్వకంగా అవమానం చేసిన రఘురామ కృష్ణ రాజు. జెనసేన మ్మెల్యే పంతం నానాజీ లను ఆయా పార్టీలు, ప్రభుత్వం తగిన చర్యలు సీఎం. చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.దళితులు ప్రతి ఘటన కు సిద్ధం కావాలని.అంబెద్కర్ ను అవమాన పర్చిన వీరికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు.ఉండి నియోజకవర్గం లోని ఏలూరు పాడు గ్రామం లో దళిత వాడ పై పోలీలు, రెడ్లు నిత్యం దాడులు చేయడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్ర%శీ% లో వంద రోజుల చంద్రబాబు. బీజేపీ పాలన లో శాంతి భద్రతలు లేవని దళితులకు రక్షణ లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ ఇద్దరూ మ్మెల్యే ల పైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసికోకపోతే బాబు. పవన్ ల పైన దళిత జాతి నిరసన. ఆందోళన. తిరుగుబాటు చేస్తామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.బాధ్యత గల ప్రజా ప్రతినిధులు గా ఉండి రౌడీ లు చెలరేగిపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర%శీ%లో దళితుల పైన దాడిచేసిన వారిపైన ప్రతి దాడులకు సిద్ధం కాకపోతేతమకు భవిషత్తు లేదన్నారు. ఇక ఎంత మాత్రం సహించలేమన్నారు. సమావేశం లో దళిత బహుజన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ రామచంద్రరెడ్డి. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. %+ఖ% బాబు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాచూరి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ మంగళవారం నూతన పి సిసి అద్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన ముద్దగౌని మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకటక్రిష్ణ, నగేష్‌గౌడ్, కృష్ణగౌడ్, మనీష్‌గౌడ్, మీర్‌పేట్ కార్పోరేటర్ నవీన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ఎరుకల రవి, సిలమర్తి శేఖర్, పారంద స్వామి, ప్రశాంత్, జాల శివయాదవ్, జాజుల కిషోర్, రవిచందర్, మండల శ్రీధర్, చరణ్‌రెడ్డి, పాశం శ్రీకాంత్, శంకర్, నరసింహగౌడ్, కోటిరెడ్డి, జంగయ్య, సామ సాయి తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్



చందానగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బి ఆర్ ఎస్ అభిమానులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిధిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ...పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఈసీఐఎల్ సూర్య హాస్పిటల్ లో అనార్యోగంతో భాదపడుతున్న లక్ష్మిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు ,నాయకులు పబ్బల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎండీ క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభం

- నగరంలో మురుగునీటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు సీవరేజీ నెట్ వర్క్‌ను బలోపేతం చేయాలి
- స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పరిశీలించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సీవరేజి సమస్యల నివారణపై ఫోకస్ పెట్టిన ఎండీ అశోక్ రెడ్డి.. ఆ దిశగా చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. ఈ మేరకు క్షేత్ర స్థాయి పర్యటనల్ని ఆయన ప్రారంభించారు. అందులో భాగంగానే రెండో రోజు ఓ అండ్ ఎం డివిజన్ నం.6 పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎండీ పర్యటించారు. ముందుగా కృష్ణా నగర్ 'సి'బ్లాక్ ప్రాంతానికి వెళ్లిన ఆయన.. అక్కడున్న సీవరేజి నెట్ వర్క్ పైపులైన్ ను పరిశీలించారు. ఇది 30 ఏళ్ల క్రితం నిర్మించిన పైపులైన్ కావడంతో పాటు.. జీహెచ్ఎంసీ నాలాకు అనుసంధానమై ఉంది. దీంతో ఎల్లారెడ్డి గూడ సెక్షన్ పరిధిలో తరుచూ సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన గుర్తించారు. ఈ ప్రాంతంలో వర్షం పడితే చాలు.. సీవరేజీ మొత్తం పొంగడం, జలమండలి 10 మంది కార్మికులు, రెండు ఎయిర్ టెక్ మిషన్లు మూడు రోజులు పనిచేసినా.. సమస్య తీరేది కాదు. అత్యధిక సీవరేజీ సమస్యల ఫిర్యాదులు కూడా ఇదే ప్రాంతం నుంచి వచ్చేవి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి అధికారులు చర్చించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఇదే కాకుండా.. ఈ సెక్షన్ పరిధిలో నిర్వహించే పనుల్ని సైతం పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. అనంతరం అమీర్ పేట్ మెయిన్ రోడ్, శ్రీ నగర్ కాలనీ ఆటో స్టాండ్ జంక్షన్ ప్రాంతంలోని మురుగు నీటి సమస్యను పరిశీలించారు. సీవరేజీ ఓవర్ ఫ్లోతో ఆ నీరంతా స్థానికుల సెల్లార్ లోకి వస్తున్నాయని స్థానికులు ఎండీకి తెలిపారు. మెట్రో పనుల వల్ల జలమండలి సీవరేజి లైన్ కు కొంతమేరకు అలైన్ మెంట్ దెబ్బతిని మురుగు కిందకు పారడంలో అడ్డంకి ఏర్పడి రహదారిపై మురుగు పొంగేది. ఈ సమస్యను అధిగమిం చడానికి రోడ్ కటింగ్ తప్పనిసరి. ప్రధాన రహదారి కావడంతో రోడ్ కట్ చేస్తే వాహనాల రాకపోకలకు ఆటకం ఏర్పడుతుందని.. ట్రెంచ్ లెస్ విధానం ఉపయోగించి.. అందుకు అవసరమైన ప్రతిపాద నలు, ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. ఈ సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు సీవరేజీ నెట్ వర్క్ ను బలోపేతం చేయాలన్నారు.

**స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పరిశీలించిన ఎండీ..**
నగరంలో నీటి సరఫరా భాగంగా వేలాది వాల్వ్ లను నిర్వహించడం తప్పనిసరి. దాదాపు అధిక శాతం వాల్వులు రహదారులపై ఉండటం.. నీటి సరఫరా చేయడానికి, ఆ సరఫరాను ఆపడానికి వాల్వును తిప్పడం తప్పదు. ఈ సందర్భంలో వాహనాల రాకపోకల వల్ల పలువురు లైన్ మెన్లు ప్రమాదానికి గురవుతూ ఉంటారు. కొన్ని సార్లు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటి దుర్ఘటనలు నివారించడానికి స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో (ఆటోమేటిక్ వాల్వ్ ఆపరేషన్ పద్ధతి) ప్రయోగాత్మకంగా సనత్ నగర్ లో ఏర్పాటు చేశారు. ఈ వాల్వును ఎండీ పరిశీలించారు. దాని పనితీరు, నిర్వహణ, తదితర విషయాలను క్షేత్ర స్థాయి లైన్ మెన్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీతో లైన్ మెన్లు క్షేత్ర స్థాయిలో తిరగాల్సిన అవసరం లేకుండానే.. మొబైల్ యాప్ తో వాల్వులను నిర్వహించే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఇంటర్ నెట్ ఆధారిత కమ్యూనికేషన్ తో ఆపరేట్ చేయొచ్చన్నారు. దీని వల్ల వాల్వ్ ఆపరేషన్ తో పాటు వాటర్ క్వాలిటీ, క్వాంటిటీ, క్లోరిన్ శాతం వివరాల్ని తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ స్మార్ట్ వాల్వ్ టెక్నాలజీ పూర్తిగా సోలార్ ఎనర్జీని ఉపయోగించుకుని పనిచేస్తుందని తెలిపారు. బ్యాటరీ బ్యాకప్ సైతం ఉండటంతో.. నిర్వహణలో పవర్ సమస్యలు ఉండవన్నారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ విధానం ఇప్పటివరకు సమర్థంగానే పనిచేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఈ పద్ధతి విజయవంతమైతే.. మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తామని ఎండీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీజీఎం ప్రభు, జీఎం హరిశంకర్,డిజిఎం, మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

## బాధితులకు ఎల్ఓసి పత్రాలను అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్పేట్ డివిజన్, మాదాపూర్ డివిజన్ లకు చెందిన బాధితులు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు.మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.6 లక్షలు మంజూరయ్యాయి.ఈ మేరకు మంగళవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్, ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాస్ , గుమ్మడి శ్రీనివాస్, డీఎస్ ఆర్ కె ప్రసాద్, పురెందర్ రెడ్డి, సైదేశ్వర్, ప్రశాంత్, పూర్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం సీఐ ఆర్థిక సాయం



హయత్ నగర్ మేజర్ న్యూస్ : హయత్ నగర్,మండల పరిధిలోని తొర్రూరు గ్రామం రాజీవ్గృహకల్పకు చెందిన వికలాంగుడైన పి.రాజయ్య తన కూతురు వైద్య చికిత్స కోసం బుధవారం హయత్నగర్పోలీస్స్టేషన్కు వచ్చి ఆర్థిక సాయం కోరాడు. దీంతో స్పందించిన సీఐ నాగరాజు గౌడ్తనవంతుగా రూ.5,000ల ఆర్థిక సాయాన్ని అందించారు.

# జైన్ సమాజ్ ఉపవాస దీక్ష విరమణ

## కార్యక్రమంలో పాల్గొన్న ఈటల రాజేందర్




డిప్యూటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; ఇంత కఠినమైన ఉపవాస దీక్ష దేశంలో జైనస మాజంలోనే పాటిస్తారు అనుకుంటా. జీవహింస లేకుండా సమాజంలో ధర్మం, న్యాయం గొప్పగా వర్ధిల్లాలని.. గురువు ప్రవచనాలు పాటిస్తూ.. కేవలం జైన సమాజం కోసమే కాకుండా మానవ కల్యాణం కోసం మీరు చేస్తున్న కృషి అభి నందనీయం. జైన సమాజం వారు ఉన్నారా లేరా అన్నట్టే ఉంటారు. ఒకరికి ఇబ్బంది పెట్టేవారు కాదు. ఒకరి జోలికి పోయేవారు కాదు. ఏం పని చేసినా ఈ కార్యక్రమం చేసిన సమాజ హితం కోసమే చేస్తూ ఉంటారు. హైదరాబాదులో నా నియోజకవర్గంలో మీ మందిరం ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. మీ ఆశీర్వాదం నిండుగా పొందిన వాడిని. నేను కూడా మీకు అండగా ఉంటాను. నేను కూడా ధర్మం న్యాయం తప్పకుండా పని చేస్తాను. మానవసేవయే మాధవ సేవగా భావించే నాయకునిగా ఉంటానని మనవి చేస్తున్నాను. బోయినపల్లి డైమ ండ్ పాయింట్ దగ్గర ఉన్న ఆదినాథ్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో శామీ ర్పేట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, నాయకులు మల్లికార్జున్ తిరుపతి మరియు జైన్ సమాజ్ వినోద్ జైన్, అనితా జైన్, మహిమా జైన్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ శ్రీ కృష్ణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం 191ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు సింహాచలం, రామ పిల్లల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 191ఎన్టీఆర్ నగర్ కాలనీ మహిళమానులు, కుటుంబం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 'బ్రెస్ట్ హెల్త్ ఎక్స్‌ప్రెస్' మొబైల్ యూనిట్‌ను ప్రారంభించిన గ్రాన్యూల్స్ ఇండియా

## వెనుకబడిన వర్గాల ప్రజల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్‌లో ఇది అతిపెద్ద పురోగతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్లోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, ఏఐజి హాస్పిటల్స్లో తమ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ను ప్రారంభించింది. ఏషియన్ మెడికల్ ఫౌండేషన్, యుసి బ్రెస్ట్ ఫౌండేషన్ ఏఐజి హాస్పిటల్స్ భాగస్వామ్యంతో గ్రాన్యూల్స్ ట్రస్ట్ నేతృాఎత్వంలోని ఈ కార్యక్రమం, వెనుకబడిన కమ్యూనిటీలలో క్యాన్సర్ గుర్తింపు చికిత్సను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. అత్యాధునిక మొబైల్ యూనిట్ బ్రెస్ట్ హెల్త్ ఎక్స్ప్రెస్,అవసరమైన కమ్యూనిటీలకు నేరుగా అధునాతన వైద్య సాంకేతికతను తీసుకువస్తుంది.అత్యాధునిక మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ సామర్థ్యాలు, అలాగే హిమోగ్లోబిన్,రక్త పోటు గ్లూకోజ్ లెవల్స్ వంటి అవసరమైన ఆరోగ్య పరీక్షల కోసం తగిన సౌకర్యాలను కలిగి ఉన్న ఈ మొబైల్ క్లినిక్ సమానమైన అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల పరంగా అతి పెద్ద పురోగతిని సూచిస్తుంది. ఈ క్లిష్టమైన సేవలను అందించడం ఉచిత ఔషధ పంపిణీని చేయటం ద్వారా, ఈ కార్యక్రమం క్యాన్సర్ స్క్రీనింగ్లో విప్లవాత్మక మార్పులకు ప్రయత్నిస్తుంది, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ను గుర్తించడానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తుంది. సమాజ శ్రేయస్సు కోసం సంస్థ యొక్క దీర్ఘకాలిక లక్ష్యంను నొక్కిచెప్పిన గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గ్రాన్యూల్స్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉమా చిగురుపాటి మాట్లాడుతూ, ఫార్మాస్యూటికల్స్లో మించిన ఆవిష్కరణలను చేయడం ద్వారా ప్రజారోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపాలనే గ్రాన్యూల్స్ ఇండియా యొక్క ప్రధాన సిద్ధాంతాన్ని బ్రెస్ట్ హెల్త్ ఎక్స్ప్రెస్ ప్రారంభం ప్రతిబింబిస్తుంది అన్నారు. ఈ ప్రారంభం క్లిష్టమైన ఆరోగ్య సంరక్షణ అంతరాలను పరిష్కరించడంలో మా నిబద్ధతకు నిదర్శనం, ప్రత్యేకించి పరిమితి అవకాశాలు ఉండే గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సేవలను అందుబాటులోకి తీసుకురానున్నాము.వెనుకబడిన వర్గాల ప్రజలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను అందించడం ద్వారా మేము చాలా ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ అంతరాలను పూరించడంతో పాటుగా ఆరోగ్య సంరక్షణ అందరికీ చేరువలో ఉండాలనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తున్నామన్నారు. ఏఐజి హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి ఈ భాగస్వామ్యం యొక్క ఆవశ్యకతను నొక్కి చెబుతూ ,గ్రాన్యూల్స్ ట్రస్ట్, ఏషియన్ మెడికల్ ఫౌండేషన్, యుసి బ్రెస్ట్ ఫౌండేషన్,ఏఐజి



హాస్పిటల్స్ మధ్య ఈ భాగస్వామ్యం ,ప్రైవేట్ రంగ భాగస్వామ్యాలు క్లిష్టమైన ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, సమస్యలను ఎలా సమర్థవంతంగా పరిష్కరించగలవు అనేదానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ముఖ్యమైన స్క్రీనింగ్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తరించడంలో బ్రెస్ట్ హెల్త్ ఎక్స్ప్రెస్ కీలక పాత్ర పోషించనుంది, అవసరమైన వారికి అవసరమైన క్యాన్సర్ గుర్తింపు పరీక్షలను చెరువు చేరేలా చేస్తుందని తెలిపారు.అక్టోబరులో నిర్వహించే బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసానికి అనుబంధం గా , బ్రెస్ట్ హెల్త్ ఎక్స్ప్రెస్ రొమ్ము క్యాన్సర్ నివారణ ముందస్తుగా గుర్తించడంపై ప్రపంచ లక్ష్యంనికి అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ మొబైల్ యూనిట్ హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది, రాబోయే నెలల్లో తెలంగాణలోని ఇతర జిల్లాలకు విస్తరించే యోచనలో ఉంది.

# వ్యాపార పునరుద్ధరణలో జాతీయంగా 1000 రెస్టారెంట్లకు సహాయం లక్ష్యంగా కేఎఫ్‌సి

హైదరాబాద్,మేజర్ న్యూస్: ముంబై, బెంగళూరు, ఢిల్లీ, గౌహతి, కోల్కతా నగరాల్లోని 800 లోకల్ రెస్టారెంట్లకు విజయవంతంగా సేవల ందిస్తున్న కెఎఫ్ సి ఇండియా సహాయోగ్ కార్యక్రమం హైదరాబాద్ లో రెండోసారి ప్రారంభమైంది. 2021 లో 100 రెస్టారెంట్లకు శిక్షణ ఇచ్చిన కే ఎఫ్ సి ఇప్పుడు నగరంలో మరో 100 స్థానిక రెస్టారెంట్లు, ఫుడ్ జాయింట్లతో కలిసి పనిచేస్తుంది, ఆహార భద్రత, పరిశుభ్రత,కస్టమర్ సర్వీస్ ఆదాయం, మరెన్నో శిక్షణ మాడ్యూల్స్ ద్వారా వ్యాపార వృాఎద్ధికి సహాయపడుతుంది. కే ఎఫ్ సి ఇండియా సహాయోగ్ కార్యక్రమాన్ని 2020లో ప్రారంభించారు. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఎఫ్ఎస్ఎస్ఎఐ యొక్క ఫుడ్ సేఫ్టీ అండ్ ట్రైనింగ్ సర్టిఫికేషన్ (ఎఫ్ఓఎస్టిఎసి) ప్రోగ్రామ్ తో కలిసి దీనిని నిర్వహిస్తారు,2024 చివరి నాటికి భారతదేశం అంతటా 1000 రెస్టారెంట్లకు మద్దతు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో ఆహార పరిశ్రమ వృాఎద్ధిని పెంచడానికి నిరంతర ప్రయత్నం గురించి కెఎఫ్సి ఇండియా పార్ట్నర్ కంట్రీస్ జనరల్ మేనేజర్ మోక్ష చోప్రా మాట్లాడుతూ, ఆహార పరిశ్రమ డైనమిక్ మార్పుకు లోనవుతోంది, మారుతున్న ధోరణులు, కస్టమర్ ప్రాధాన్యతలు మరియు డిమాండ్లకు అనుగుణంగా ఆహార వ్యాపారాలు చాలా ముఖ్యం. ఇండియా సహాయోగ్ కార్యక్రమంలో భాగంగా, 2024 నాటికి దేశవ్యాప్తంగా 1000 స్వతంత్ర రెస్టారెంట్లకు మద్దతు ఇవ్వడానికి మేము గత కొన్ని సంవత్సరాలుగా ఎస్ఎస్ఎస్ఎఐ ఎన్ఆర్ఎఐతో కలిసి పనిచేస్తున్నాం అన్నారు. గత కొన్నేళ్లుగా ఆహార వినియోగ విధానాలు గణనీయంగా అభివృాఎద్ధి చెందాయని ఫుడ్ సేఫ్టీ తెలంగాణ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఆహార భద్రత మరియు పరిశుభ్రత ఇప్పుడు వినియోగదారులకు మొదటి ప్రాధాన్యతలుగా మారాయి. పట్టణ ఆర్థిక వ్యవస్థలో స్థానిక రెస్టారెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నందున,భద్రత పరిశుభ్రత యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్ధారించడం వారి బాధ్యత అన్నారు.

# ఎవెక్సియా లైఫ్కేర్ లిమిటెడ్ కన్వర్టిబుల్ వారెంట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ నిధుల సమీకరణకు అమోదం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: రసాయనాల వ్యాపారం, మధ్యవర్తుల తయారీ, వ్యవసాయోత్పత్తులు, ఇతర వినియోగ వస్తువుల ఉత్పత్తుల్లో నిమగ్నమైన ఎవెక్సియా లైఫ్కేర్ లిమిటెడ్ 24 కోట్ల కన్వర్టబుల్ వారెంట్ల జారీకి ఆమోదం తెలిపినట్లు ప్రకటించింది. కంపెనీ, ధర రూ. 3.60/- వారెంట్కి మొత్తం రూ. 86.40 కోట్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా, కంపెనీ సభ్యులు మరియు ఇతర నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి ఈ బాండ్ల జారీ చేసినట్లు తెలిపారు.ఇటీవల, కంపెనీ జూలై 9, 2022న జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్ల జారీని ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించింది. బోర్డు నిబంధనల ప్రకారం 25 బాండ్లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించింది. యొక్క సమస్య. ఇటీవల, జూన్ 17, 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు కూడా ఎఫ్.సి.సి.బి ఇష్యూ యొక్క నిబంధనలు మరియు షరతుల ప్రకారం 75 బాండ్లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించింది.ఇంతకుముందు, ఎవెక్సియా లైఫ్కేర్ లిమిటెడ్. ఇంగ్లాండ్ మరియు వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్తో నమోదు చేయబడిన ఎవెక్సియా లైఫ్కేర్ లిమిటెడ్. అనే అనుబంధ కంపెనీని విలీనం చేసినట్లు ప్రకటించింది. ఇంగ్లాండ్ మరియు వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ దీని కోసం సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ జారీ చేసింది. ఎవెక్సియా లైఫ్కేర్ ఆఫ్రికాలో పాథాలజీ ల్యాబ్లను ఏర్పాటు చేయడానికి కొత్త అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది

# ఆరాధన టీవీ పురస్కారాల ప్రదానం నేడు : లోకం కృష్ణయ్య



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఆరాధన సంస్థ వ్యవస్థాపకులు ,జర్నలిస్టు లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆరాధన 30వ టీవీ పురస్కారాల ప్రదానం నేడు సెప్టెంబర్ 25న త్యాగరాయగానసభలో మ.1గం-9గం.వరకు జరిగే సభలో ప్రదానం చేయనున్నారు. శ్రీరామరాజు శ్రీనివాస్ సౌజన్యాన్ని అందిస్తున్నారు. జస్టిస్ బి.శేష శయనారెడ్డి, రేలంగి నరసింహారావు, చిల్లా రాజశేఖర్‌రెడ్డి, జి.హనుమంతరావు, పి.ఉమర్ ఖాన్,ఇనుగాల యుగేందర్‌రెడ్డి, విశ్వశ్రీ గుదిబండి వెంకటరెడ్డి, లంక లక్ష్మీనారాయణ,నిర్మలాప్రభాకర్,రేణుకాప్రభాకర్ - అతిథులుగా పాల్గొంటున్నారు. జీ.ఆర్.గిరిరాజు, ఎంఎ హమీద్,జీవీజీ శంకర్లు అవార్డు కమిటీ సభ్యులుగా ఉన్నారు 33మంది ప్రతిభావంతులకు టీవీ పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.ఆరాధన జీవిత సాఫల్య పురస్కార గ్రహీతలు వీరే-దీప్తి,దేవికారెడ్డి,శాంతి దిలీప్,జి.మహేశ్‌కుమార్, మేకారామకృష్ణ, సీఎస్‌ప్రసాద్, సాయిసుప్రియలు జీవిత సాఫల్య పురస్కారాలను అందుకుం టున్నారు.ఈ సందర్భంగా సినీ సంగీత విభావరితో పాటు లక్ష్మీవైష్ణవి కూచిపూడి నృత్యం ఉంటుంది.మోహన్‌క్రిష్ణ ,రమణాచారి వ్యాఖ్యానం అందించ నున్నారు.ఈమేరకు లోకం కృష్ణయ్య ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. .,

లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలువకుండా

# శాశ్వత పరిష్కారం చేయాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి);వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలువకుండా శాశ్వత పరిష్కారం చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అ ,ది కా ం ం ల న ం ఆదేశించారు.మంగళవారం అడిషనల్, జోనల్ కమిషనర్లు, ఇతర విభాగాల హెచ్ఓడి లతో ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలిచి కాలనీవాసులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో వరద నీరు లేకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, అందుకు ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.విద్యుత్ కనెక్షన్ కమర్షియల్ గా ఉండి, గృాఎహ రెసిడెన్షియల్ టాక్స్ చెల్లిస్తున్న కమర్షియల్ ఆస్తులకు నోటీసులు జారీచేసి ట్యాక్స్ రివిజన్ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుర్తించిన గృా ఎహాల యజమానులకు నోటీసుల జారి లో జోనల్ కమిషనర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అక్రమంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై పెద్ద మొత్తంలో జరిమానా వేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు.నాలా కల్వర్టుల్లో ఫ్లోటింగ్ మెటీరియల్ వల్ల నీరు నిలిచి లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు వలన కాలనీవాసులకు సమస్యలు రాకుండా వెను వెంటనే తొలగించాలని, నాలాలో ఫ్లోటింగ్ మెటీరియల్ తొలగింపుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. కమర్షియల్ స్ట్రెచేస్ లో లిట్టర్ బిన్ ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బిన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

# కాంగ్రెస్ పీఏసీ కమిటీ చైర్మన్ హోదాలో పాల్గొన్న అరికపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో తేలాల్సి

## మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్; తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ భవన్ లో జరిగిన కార్పొరేటర్ మాధవరం రంగారావు శేరిలింగంపల్లి ముఖ్య నాయుకుల విస్తృాఎత స్తాయి సమావేశానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడని ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివి ప్రదర్శించి ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకున్నారని మాకేం సంబంధం లేదని మాట్లాడడం విడురంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మా పార్టీ వాళ్ళ జోలికి వస్తే మా వాళ్ళు వెళ్లి ఇంటికి వెళ్లి దాడి చేసిరని ఎమ్మెల్యే ఏమో హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత భయపడి పీఏసీ చైర్మన్ తీసుకొని నేను బీఆర్ఎస్ లోనే ఉన్నానని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మొన్న జరిగిన పీఏసీ మీటింగ్ లో వెళ్లి అటెండ్ అయ్యారని, దానికి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆయన నియోజక వర్గంలో సమావేశంలో సీఎం ను కలవడానికి వచ్చాడని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని డివిజన్ కమిటీలు వేసి రాబోయే రోజుల్లో వచ్చే మధ్యంతర ఎన్నికల్లో ఎమ్మెల్యే కానీ కార్పొరేషన్ ఎలక్షన్ లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చే విధంగా మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు మేము అందరం మీకు అండగా ఉంటామని అన్నారు.



# ముస్లిం యువకులకు శాంతి ప్రవచనాలు బోధించిన మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ

- వచ్చే ఏడాది మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపులో డి.జె.లు లేకుండా ర్యాలీలు
- అల్లా పేరుతో డి.జె.లుపెట్టి సైతాన్ల మాదిరిగా రోడ్లమీద నృత్యాలు చేయడం మంచి సంస్కారంకాదు
- పండుగల్లో పేదలకు అన్నదానం-రక్తదానం-పేద ఆడ పిల్లలకు పెళ్ళిలు చేసి ఆదుకుని మానవత్వాన్ని చాటండి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత దశాబ్దంక్రితం ఇదే మజ్లీస్ పార్టీ నేతలు మిలాద్ ఉన్ నబీ పండుగల్లో కావాలనే ముస్లీం యువకులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి,ఊరేగింపులో డి.జె.లు పెట్టుకుని, ఇష్టానుసారంగా వ్యవహారించి,రోడ్లమీద విచ్చలవిడిగా వ్యవహారించడంమేగాక గట్టిగా రోడ్లమీద కేకలు వేయడం....రోడ్లను ద్విచక్రవాహనాలతో,భారీ వాహనాలతో స్తంభింపజేయడం,నానా హంగామాను సృష్టించినప్పటికి, అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం తమకేమిపట్టనట్లుగా వ్యవహారించేది. గత కొన్ని రోజుల క్రితం జరిగిన జంట నగరాలు,శివారు ప్రాంతాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలో మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు సందర్భంగా కొందరు యువకులు విచ్చలవిడిగా రోడ్లమీద హంగామా సృష్టించడం,న్యూసెన్స్,ట్రాఫిక్ జామ్‌లకు పాల్పడడం,గోషామహల్ నియోజకవర్గంలో ఘర్షణ వాతావరణం నెలకున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఒక్కసారిగా మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ,మజ్లీస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకల బహిరంగ సభలో శాంతి వచనాలు పలికి, యువకులకు,పార్టీ నేతలకు,దర్గా,మజీద్ నిర్వాహకులకు తగిన దిశ నిర్దేశం చేశారు. ఈ బహిరంగ సభలో ప్రధానంగా అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ పండుగను నేడు యువకులు ఇష్టానుసారంగా డి.జె.లు పెట్టుకుని,నృత్యాలు చేస్తూ మత సంప్రదాయాల పద్ధతులకు వ్యతిరేకంగా వ్యవహారించడం ఎంతో శోచనీయమన్నారు. పవిత్రమైన పండుగల్లో డి.జె.లు పెట్టి,సైతాన్లలాగా నృత్యాలు చేయడం, సిగరేట్లు కాల్చడం మంచి పద్ధతికాదన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగను ఓ భక్తిభావంతో,శాంతియుత మార్గంలో జరుపుకోవల్సిన పండుగను డి.జె.లతో,నృత్యాలతో జరుపుకోవడం తనను ఎంతో బాధిస్తుందని,ఈ పద్ధతి ఏమాత్రం మంచిదికాదని,అల్లాను భక్తిభావంతో కొలుసుకోవాలితప్పా,సైతాన్లమాదిరిగా నృత్యాలు చేసి,రోడ్లను స్తంభింపజేయడం ఏమాత్రం ఇస్లాం ధర్మం కాదన్నారు. మీకు డి.జె.పెట్టుకుని డ్యాన్సులు చేయాలంటే,పండుగల సమయంలోకాకుండా మామూలు రోజుల్లో డి.జె.లు పెట్టుకుని నృత్యాలు చేసుకోవాలితప్పా,మిలాద్ ఉన్ నబీ పండుగ సమయంలో డి.జె.లుపెట్టి విచ్చలవిడిగా నృత్యాలు చేయడం,పెద్దగా కేకలు వేయడం మంచిపద్ధతికాదన్నారు. ఒకరినిచూసిమరోకరు పోటాపోటీగా డి.జె.లతో దేవుడి పండుగ చేసుకోవడం ఏమాత్రం సరియైందికాదని, ఇప్పటికైనా యువత వచ్చే మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపులో అందరు భక్తిభావంతో అల్లాను ప్రార్థిస్తూ,నామస్మరణ చేస్తూ శాంతియుతంగా ఊరేగింపు చేయాలన్నారు. మతాలకు అతీతంగా అన్ని మతాలవారు తమ తమ పండుగల్లో డి.జె.లకు ప్రాధాన్యత ఇవ్వకుండా భక్తి,శ్రద్ధభావంతో పండుగల ఊరేగింపులు జరుపుకోవాలని ఆయన కోరారు. మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఇచ్చిన శాంతి సందేశం ఎంతో మార్పును తీసుకువచ్చేవిధంగా ఉంది,కాని అందుకు ముస్లీం యువకులు తు.చ. తప్పకుండా ఆయన ఇచ్చిన శాంతి సందేశానికి కట్టుబడి ఉంటారో,లేదో వచ్చే మిలాద్ ఉన్ నబీ పండుగ రోజువరకు ఏదురుచూడాలి.

**డి.జె.ల సంస్కృతిని వ్యతిరేకిస్తున్న మజ్లీస్ పార్టీ....ఇదే విధానాన్ని హైందవులు వ్యతిరేకతకు మద్దతు పలుకుతారా!**

డి.జె.లనుంచి విడుదల అయ్యే భారీ శబ్దాలు నేడు రోగులపాలిట శాపంగా మారుతున్నాయి. అతి భారీ శబ్దాలతో రోడ్లమీద,బస్తీల్లో పండుగల పేరిట,శుభ కార్యాల పేరిట తమ ఆనందోత్సవంకోసం వినియోగించే డి.జె.లు వాస్తవంగా గుండె,బి.పి.,షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి డి.జె. శబ్దంలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. స్వయంగా వారి కుటుంబ సభ్యులుసైతం ఈ డి.జె.ల శబ్దంతో బెంబేలెత్తిపోతున్నారు. డి.జె.లనుంచి విడుదల అయ్యే బారీ శబ్దంవల్ల తమ ఇంట్లో గుండె వ్యాధి,షుగర్,బి.పి.తో బాధపడుతున్న వారికి ఆస్మాత్తుగా ఏదైన జరిగితే,అందుకు ఏవరు బాధ్యత వహిస్తారని రోగుల కుటుంబీకులు ప్రశ్నిస్తున్నారు. తమ ఆనందంకోసం,భక్తిభావంకోసం అధిక శబ్దంతో డి.జె.లను వినియోగించడంవల్ల,రోగులకు పెద్ద ప్రమాదకరంగా మారుతుందని,ఇంట్లో సామాన్లుసైతం డి.జె.ల శబ్దానికి స్వలంగా కదులుతుంటాయని,స్వయంగా ఓ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు "మేజర్‌న్యూస్"కు తెలిపారు. అయినా భక్తి,భావంతో నిర్వహించే పండుగల ఊరేగింపులను ఇలా డి.జె.లతో విచ్చలవిడిగా వినాయకుడి విగ్రహంముందు,దుర్గామాత విగ్రహంముందు నృత్యాలు చేయడం భారతీయ సంస్కృతి,సాంప్రదాయంకాదనిపలువురు స్వచ్ఛంధ సంస్థలు,హైందవులుసైతం ఒప్పుకుంటున్నారు. గతంలో తాము ఎంతో భక్తి,నిష్టతో వినాయకుడి,దుర్గామాత నవరాత్రులు నిర్వహించి,భక్తిభావంతో భజనలుచేసి,నిమజ్జనం చేసేవారమని,గత దశాబ్దకాలంగా పండుగల్లో డి.జె.లను విచ్చలవిడిగా అధిక శబ్దంతో భక్తితో సంబంధంలేని పాటలు పెట్టి అసభ్యకరంగా నృత్యాలు చేయడంవల్ల హైందవ సంస్కృతి,సాంప్రదాయాలకు,భక్తిభావాన్ని నడిబజారులో తీసుకువచ్చినట్లు అవుతుందనే విమర్శలు హైందవులనుంచే వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా మొట్ట మొదటిసారిగా మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకల బహిరంగ సభలో ఏకంగా,ముస్లీం యువకులకు డి.జె.ల సంస్కృతి లేకుండా,భక్తిభావంతో పండుగలు జరుపుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునివ్వడం ఎంతో గమనార్హం.

# మీ షో యొక్క వార్షిక మీ షో మెగా బ్లాక్‌బస్టర్ సేల్ సెప్టెంబర్ 27న ప్రారంభం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో ఈరోజు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మీషో మెగా బ్లాక్బస్టర్ సేల్ను ప్రకటించింది. 27 సెప్టెంబర్ 2024న ప్రారంభం కానుంది, ఈ పండుగ సీజన్లో భారతదేశం అంతటా వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి ఈ ఫెస్టివ్ సేల్ రూపొందించబడింది. 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు మరియు 12 కోట్ల ఉత్పత్తుల జాబితాలతో, మీషో పండుగ షాపింగ్ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, సరసమైన ధరకు మరియు దేశవ్యాప్తంగా దుకాణదారులకు సౌకర్యవంతంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

మీషో మాల్తో, కంపెనీ 1,000 జాతీయ, డి2సి మరియు ప్రాంతీయ బ్రాండ్ల యొక్క విభిన్నమైన మరియు ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న పోర్ట్ఫోలియోతో ఈ పండుగ సీజన్లో మిలియన్ల మంది భారతీయులకు బ్రాండెడ్ ఉత్పత్తులకు ప్రాప్యతను ప్రజాస్వామ్యం చేస్తోంది. గత రెండు నెలల్లోనే, మీషో లిబర్టీ, బాటా, రెడ్ టేప్, డబ్ల్యూ, ఆరేలియా, గో కలర్స్ మరియు ట్విన్‌బర్డ్స్ వంటి ప్రముఖ బ్రాండ్లను స్వాగతించింది, ప్లాట్ఫారమ్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న విస్తారమైన ఎంపికను మెరుగుపరిచింది. ముఖ్యంగా, మీషో మాల్ నుండి 75% ఆర్డర్లు టైర్ 2+ మార్కెట్ల నుండి ఉద్భవించాయి, వివిధ ప్రాంతాలలో ప్లాట్ఫారమ్ యొక్క విస్తరిస్తున్న పరిధిని మరియు ప్రభావాన్ని నొక్కి చెబుతుంది. బ్రాండ్లను విస్తృత ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలనే దాని నిబద్ధతతో, మీషో మాల్ ఈ పండుగ సీజన్లో అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది, ఇది మిలియన్ల మంది కస్టమర్లకు ఎంపికతో సాధికారత కల్పిస్తుంది.మీషో గోల్డ్ అనేది కస్టమర్ల పండుగలు మరియు సందర్భానుసారంగా ధరించే అవసరాలకు వెళ్లే గమ్యస్థానం, అధిక-నాణ్యత ఉత్పత్తులను అందిస్తోంది. సెప్టెంబరు 2023లో ప్రారంభించినప్పటి నుండి, మీషో గోల్డ్ వినియోగదారులకు అందుబాటులో ఉండే యాక్సెసిబిలిటీ, అందుబాటు ధర మరియు అధిక-నాణ్యత ఉత్పత్తుల శ్రేణిని మెరుగుపరచడం ద్వారా షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచింది. ఈ ప్రోగ్రామ్ జాతి దుస్తులు, ఆభరణాలు, ఇల్లు మరియు వంటగది ఉత్పత్తులు, పిల్లల దుస్తులు, పాశ్చాత్య దుస్తులు మరియు ఉపకరణాలు వంటి వర్గాలలో 20,000 ఉత్పత్తులను అందిస్తుంది.



ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డేః స్టేట్ సెంట్రల్ లైబ్రరీ అఫ్జల్‌గంజ్ లో జరిగిన ఎన్ఎస్ఎస్ 55వ ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సంచాలకుడు రియాజ్‌లు , విద్యాశాఖా అధికారులు, గ్రంథాలయ అధికారులు సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్



స్టడీ టూర్ ః మేఘాలయ, షిల్లాంగ్ మున్సిపల్ బోర్డులో జీహెచ్ఎంసీ మున్సిపల్ స్టడీ టూర్ కార్పొరేటర్ల బృందం ప ర్య టి ం చి ం ది. ఈకార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్,కవాడిగూడ కార్పొరేటర్ రచన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు-ముషీరాబాద్,మేజర్‌న్యూస్



ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ లోక్ ఆదాలత్. సి పి. సి వి ఆనంద్ తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ ఆథారిటీ వారు ఈ నెల జాతీయ లోక్ అదాలత్ ఈనెల 28న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని న్యాయ స్థానాల్లో జాతీయ లోక్ అదాత్ నిర్వహించడం జరుగుతుందని నగర కమిషన ర్ సి వి ఆనంద్ తెలిపారు. వివాదాలు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మొదలైన వాటికి సంబంధించిన పెండింగ్ కేసులను సామరస్యంగా పరిష్కరించేందు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నారు. కక్షి దారులందరూ సదావకాశాన్ని వినియోగించుకుని మీ కేసులను పరిష్కరించుకోగలరని, సి. పి కోరారు. లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారం, సమయము డబ్బులు ఆదా చేసుకోగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్, మేజర్‌న్యూస్ః

# సంప్రదాయాలు కాపాడుతూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పండుగ సంప్రదాయాలు కాపాడుతూ ప్ర్యావరణ పరిరక్షణపై దృఎష్టి సారించాల్సిన అవసరం ఉందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్తెలిపారు. పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో రెసిడెన్షియల్ సొసైటీలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతిష్టాత్మక గ్రాండ్ గణేశ అవార్డ్స 2024 ఈరోజు రెడ్ హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐలో నిర్వహించారు. సంప్రదాయాలు, ఆధునికతతో గణేష్ ఉత్సవాలు నిర్వహించిన గేటెడ్ కమ్యూనిటీలలో ఉన్న వారికి ఈ అవార్డులు అందజేశారు. ఈ ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృఎతిక శాఖతో కలిసి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ (జిల్లా 320) నిర్వహించింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అపార్ట్‌మెంట్లలో నివసించే కుటుంబాల మధ్య ఐక్యత, ఆప్యాయతలకు ఈ ఉత్సవాలు ఒక వేదిక అన్నారు. కాస్మోపాలిటన్ సిటీగా హైదరాబాద్ 'మినీ ఇండియా'లాంటిదన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు విలక్షణమైన రీతిలో వినాయకుడిని పూజిస్తారని తెలిపారు. వినూత్న అలంకరణలు, డీజేల వినియోగంతో వేడుకల్లో ఆధునికత కనిపిస్తుందన్నారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ యువా అధ్యక్షుడు, ఈవెంట్ కన్వీనర్ లయన్ డాక్టర్ సౌరభ్ సురేఖ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఐక్యత, సంస్కృఎతికి నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవాలు సామూహిక శక్తికి ప్రతిరూపం అన్నారు. ఈ సంవత్సరం అవార్డు గ్రహీతలు సామూహిక సామాజిక స్ఫూర్తికి మచ్చుతునక అన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృఎతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృఎష్ణ, ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జీబీకే రావు, స్పిరిచ్యువల్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ అనంత లక్ష్మి,ప్రఖ్యాత న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. అపర్ణా సిరీన్ పార్క్‌కు అత్యధిక అవార్డులు దక్కాయి. ఈ అవార్డులు 63 గేటెడ్ క్యూనిటీస్ పొందాయి. గ్రాండ్ గణేశ అవార్డ్స 2024 అవార్డులు గెలుచుకున్న గేటెడ్ కమ్యూనిటీలు ఇవే..ఎస్ఏ పామ్ మెడోస్ (కొంపల్లి) అత్యంత సొగసైన ఆర్గనైజ్డ్ ఫెస్టివల్ (500 కుటుంబాల వరకు) విభాగంలో అవార్డు పొందింది. ఎస్ఎంఆర్ వినయ్ ఐకోనియా (కొండాపూర్) మోస్ట్ అప్ కమింగ్ సొసైటీ విభాగంలో అవార్డు దక్కింది. నయా దిశా సొసైటీ కేటగిరీలో, ది నైబర్‌హుడ్, (కొంపల్లి) అవార్డు దక్కించుకుంది. అపర్ణ సరోవర్ జెనిత్, నలగండ్ల మోస్ట్ ప్రామిసింగ్ సొసైటీగా గుర్తింపు పొందింది. అపర్ణ సైబర్ కమ్యూన్, నలగండ్ల అత్యంత సొగసైన ఆర్గనైజ్డ్ ఫెస్టివల్ (1000 కుటుంబాల వరకు) విభాగంలో రాణించింది. మాత్రి శక్తి సొసైటీ (1000 కుటుంబాల వరకు) అవార్డును అపర్ణ కానోపి తులిప్ (కొంపల్లి) పొందింది. హోనర్ వివాంటిస్ (తెల్లాపూర్) అత్యంత ఉత్సాహపూరిత సంఘం (1000 కుటుంబాల వరకు) పొందింది. ఇది నివాసితుల ఉత్సాహవంతమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. ఇతర విజేతలలో లోధా మెరిడియన్, మోస్ట్ హార్మోనియస్ సొసైటీగా కేపీహెచ్బీ, కీర్తి అపార్ట్‌మెంట్స్, మోస్ట్ హార్మోనియస్ సొసైటీ (500 కుటుంబాల వరకు) విభాగంలో అమీర్‌పేట,వరిష్ఠ మిత్ర సొసైటీగా గుర్తింపు పొందిన గ్రీన్ వ్యాలీ, కొండాపూర్ ఉన్నాయి. అశోక ఎ-లా-మైసన్, కొంపల్లి (మోస్ట్ డైనమిక్ సొసైటీ - హైదరాబాద్ నార్త్) వంటి డైనమిక్ కమ్యూనిటీల నుంచి గోల్ఫ్ వ్యూ, నానక్రామ్‌గూడ (మోస్ట్ డైనమిక్ సొసైటీ - 500 కుటుంబాలు) వరకు ఉన్నాయి.